నిత్యావసర వస్తువుల పంపిణీని ప్రస్తావించి, అన్నిజిల్లాలకు తగినంతగా పిరసను, చక్కెర సరఫరా చేశామని, తూర్పు జిల్లాలలో మీటరు గేజి మార్గాన్ని బ్రాడ్ గేజి రైలు మార్గంగా మార్చడం జరుగుతున్నందున అక్కడ కొన్ని చిక్కులు నిర్వర్తిస్తున్నారు. వివిధ జిల్లాలకు అవసరప్రతిపదికను సిమెంటు పంపేందుకు వీర్పాట్లు చేశామన్నారు.

★ శవం చేసిన ప్రాణదానం

అది ఒక సత్రం. తెలియనివారుండరనుకొంటేండ్ల నిడ్డది. ప్రజాదాలంలో ఆ మరణం జరిగింది. గుండె మాత్రం చిట్టంగానే ఉంది. ఆ గుండెను మిన్నిసోటాలోని 9 ఏండ్ల పిండి స్పెషరుకు అమర్చారు. ఒకటి రెండు నెలలకు మంచి బతకదని ప్రకటించబడిన బ్రాడ్రిగి అమె. శస్త్ర చికిత్సకు పూర్వం పడిన స్థితిలో కూడా లేదు.

ఖుదా బాలిక మిన్నిసోటా విశ్వవిద్యాలయంలో పదాదులు చేస్తోంది. గుండె మార్పిడి జరిగిన వారిలో అతి తక్కువ వయస్సు గల వ్యక్తి ఈమె యే. గత నెలలో శస్త్ర చికిత్స జరిగింది. కుటుంబంలో ఇంటికి వెళ్తుండగా టారు వర్జరీ చీఫ్ డా. జాన్ నవరైన్.

★ విగ్రహం చోరివల్ల ఆగని పెండ్లిళ్లు

ఎట్టురునూర్‌లోని ప్రసిద్ధ మహాదేవ ఆలయంలో స్వామి విగ్రహం దొంగిలించబడినప్పటికీ అక్కడ తంపెట్టబడిన వివాహాలు మాత్రం ఆగిపోలేదు. 8 పెండ్లిళ్లు జరిగాయి.

గర్భగుడి మూసి వేయబడింది. పెండ్లిళ్లకు ఆలయాధికార్లు మండపాలు సమాయం రాలేదు. ఆలయ మర్యాదల ప్రకారం పోలీసులు హెచ్చరికలు తీసివేసి, చోరీ పండగంగా పాడాపిడిగా తిరుగుతున్నారు.

పెండ్లిళ్లు యథా విధిగా జరిగిపోయినాయి. అయితే లగ్నం అయిన మరుక్షణమే పెండ్లివారందరూ వెళ్లిపోయినారు.

సంవత్సరం కల్గించిన ఈ చోరీ కేరళలోకెల్లా పెద్ద ఆలయ చోరీగా చెప్పబడుతోంది.

# జంట నగరాలలో సినిమాలు

తెలుగు:— శంకరాభరణం— సంధ్య 35, న్యాయం కావాలి— మినర్వా, రాజ్యేశ్వర్. ఎర్రమల్లెలు— సుదర్శన్ 70, అంజలి. ఏజెంట్ గోపి— సాగర్. రహస్య గూఢచారి— విజయలక్ష్మి, అప్సర, నోబుల్. దీపారాధన— బసంత్, శోభన. పులిబిడ్డ— శాంతి. ప్రేమాభిషేకం— సుదర్శన్ 35. స్వర్గం— ప్రభాత్ 35, అలంకార్. రామదండు— తారక రామా. వూరికి మొనగాడు— స్వామి. అన్నిపూలా— బాలాజీ. ఎవరు దేవుడు— శారద. ఇల్లాలు— వెంకటేశ్, అంజలి. భోగిమంటలు— సంగం, చిత్రాణి. ప్రణయగీతం— సంధ్య— 70, (నాగయ్య) త్యాగయ్య— మీరా. ఇద్దరూ ఇద్దరే— పారడైజ్. గురుడొస్తాడు— అమర్. కోడెనాగు— నాన్నారు జాగ్రత్త— విమల్. ఆకలిరాజ్యం— సర్కిల్. గొలుసుగమ్మ— జగత్.

హిందీ:— నసీబ్— జుబ్లీ, సుధా, రాయల్, పద్మావతి, గోకుల్, అంబ, శ్రీరమణ, రామ్ థియేటర్, ప్రశాంత్, మంజు. వార్‌దత్— మినీ పాలస్, మినర్వా. లవ్ స్టోరీ— రామకృష్ణ 70. దిల్ ఏక్ మందిర్ — లత. లడాకం— మనోహర్. బాంబాయి టు గోవా— అశోక్. దాన్— శ్రీదేవి. మంగళసూత్ర— దిల్‌షాద్. ఏ కైసా నషాహై— రామకృష్ణ 35. బులంది— స్కైలైన్. నరమ్ గరమ్— ఫర్‌హాన్, ఆసంద్. ఘమండి— కల్పన. రామ్ బలరామ్ —జియా. షాన్— సంతోష్. క్రాంతి— వెంకట రమణ, సర్గం— నవరంగ్. అబ్దుల్లా —విక్రాంతి, సూరజ్ ఖాన్ అవుర్ పానీ— నమ్ము, అల్కా, నటరాజ్.

ఇంగ్లీషు:— బెస్ట్ బలాండ్— సంగీత్ 70 ఫిఫ్త్ సైతాన్ 357— శ్రీనివాస 35. నో బడీ లస్ట్ ఫర్ ఎవర్— ప్యాలా. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్— సత్యం 70. ఇంటర్ సీ ఆఫ్ కంఫిత్— షామ్. ది వాలాంటీ మేర్స్— లిబర్టీ. స్లీపిన్— స్టెర్లింగ్ 35. ఫ్లైర్— టిటోలి. ది వెంటెస్స్— ప్రభాత్ 70. క్లియోపాత్ర— సుభాష్. ఇన్ సైడ్ జాబ్— సహన్ 35. బ్లాక్ సన్‌డే— అమరావతి 70.

మలయాళం:— ఒంటరిపాత్ర— లైటి హౌస్. నైట్స్ ఫర్ యు— డ్రీంలాండ్.

## ఉదయం సినిమాలు

తెలుగు:— చిల్లరకొట్టు చిట్టెమ్మ— సుదర్శన్ 70. త్యాగయ్య— సంధ 35. జగద్గురు ఆదిశంకరాచార్య— అజంతా. దేవదాసు— వెంకటేశ్, చిత్రాణి. రామదండు— పారడైజ్. ఆకలిరాజ్యం— నటరాజ. పులిబిడ్డ— రాజ్యేశ్వర్. ప్రణయ గీతం— ప్రశాంత్, విక్రాంత్. కళ్యాణరాముడు— కవుల్. అవేళళ్లు— బసంత్. మంచి వాళ్లకు మంచి వాడు— ప్రభాత్ 70. మంచిమిత్రులు— సుదర్శన్ 35. సొమ్మొకడిది సోకొకడిది— లత. ప్రేమాభిషేకం— అంజలి. మీనా— శాంతి. వచ్చిన కోడలు నచ్చింది— ప్రభాత్ —35. నేరంనాదికాదు ఆకలిది— నోబుల్. ఘరానా దొంగ— విజయలక్ష్మి. ఉండమ్మా బొట్టు పెడతా— సత్యం 70. అందరూ ఆగండు— మినర్వా. టైగర్ రాణి— ఎవరో హీరో. నేరానికిశిక్ష— శ్రీదేవి. నిండుమనసు— కల్పన. తోడునీడ— సాగర్. శ్రీరాఘవేంద్ర మహిమ— సంగం. కలసి ఉంటే కలదు సుఖం— శ్రీనివాస 35. మోసగాడు— సుభాష్. గుడిగంటలు— అమరావతి. శాంతి— మీనా. పూలరంగడు— పద్మావతి. శభాష్‌రాముడు —గోకుల్.

పవిత్రబంధం— రామ్.

హిందీ :— ప్రియురాలు — ఆనంద్. త్రిశూల్— ఫర్‌హాన్ 70. షాబిష్— దిలీషాద. టక్కర్ —నవరంగ్. వారంట్ —అశోక్. బ్లాక్‌మేల్— సప్న 35. తుమ్ నహిదెఖా— వెంకటరమణ 70. మంగళ సూత్ర— మంజు. లవ్‌స్టోరి — సంగీత్. ఇన్‌సాఫ్‌కా తరాజు— సంతోష్ 70. మనో కామ్నా— సూరజ.

మలయాళం :— నైట్స్ ఫర్ యు— లిబర్టీ. సత్యత్రీ ఓరుర్రాత్రి— షహీన్ 35 ఆదిపాపం— కిసోర్.

# పొగాకు కార్మికుల సమ్మె పరిష్కారానికి చొరవ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 26: 11వ తేదీనుంచి గుంటూరులో దాదాపు 20వేల మంది పొగాకు కార్మికుల సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకున్నది. కేంద్రప్రభుత్వం తగు సలహాలు యివ్వబోతున్నది.

రాష్ట్ర కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి.భాస్కర రామమూర్తి చొరవపై పొగాకు కార్మిక నాయకులు, పొగాకు పరిశ్రామికవేత్తల ప్రతినిధులు ఆదివారంనాడు శ్రీ రామమూర్తి సమక్షంలో రాజీ సంప్రతింపులు జరిపారు. ముఖ్యంగా కార్మికులకు గ్రాట్యుయిటీ యివ్వడానికి చట్టం సమ్మతిస్తుందా? కేంద్ర ప్రభుత్వపు అదాయం పన్ను శాఖ గ్రాట్యుయిటీ మొత్తాన్ని పరిశ్రమదారులు చెల్లించడానికి అనుమతిస్తుందా? అలా చెల్లించే మొత్తమును అదాయంపన్ను పరిధి నుంచి తప్పిస్తుందా అన్న విషయాలను ముందు తేల్చుకోడానికి ఈ సమావేశంలో అంగీకరించబడినట్లు తెలుస్తున్నది. గ్రాట్యుయిటీ సమస్యపై అదాయం పన్ను శాఖ అభిప్రాయాలను ఇప్పుడు తెలుసుకొంటు అభిప్రాయాలను ఈప్పుడు తెలుసుకొంటున్నారు.

ముఖ్యంగా కార్మికులకు, వడ్రంగివారికి గ్రాట్యుయిటీ యివ్వాలని సమ్మెదారులు కోరుతున్నారు. ఇందుకు చట్టం సమ్మతించదని, ఆదాయం పన్ను శాఖ అంగీకరించదని పరిశ్రమదారులు అన్నారు. ఈ పరిస్థితులలో అదాయం పన్ను శాఖ అభిప్రాయాలను తెలుసుకోడానికి ఉభయ పక్షాలు అంగీకరించాయి.

పోతే కరువు భత్యాన్ని 1978—79 నుంచి పెంచమని కార్మికులు కోరుతున్నారు 1980 నుంచి ఇవ్వడానికి పరిశ్రమదారులు అంగీకరించారు. రోజుకు రూపాయిపెంచమని కార్మికులు కోరుతున్నట్లు అర్థరూపాయి వరకు పెంచడానికి యజమానులు తమ సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.



సిటి యూత్ కాంగ్రెస్-ఐ అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ జి. సత్యనారాయణ యాదవ్


**హైదరాబాద్ బజార్**

హైదరాబాద్ నగరంలో మధురమైన స్వీట్‌హౌస్
స్వచ్ఛమైన జ్యూస్ బెంగాలీ స్వీట్లు, మిల్క్ స్వీట్లు, స్వచ్ఛమైన వేతి మిఠాయిలు & కారపు పదార్థములను మీ నాలుకకు రుచి చూపించండి.
ఈ రోజే దర్శించండి — ఎల్లప్పుడు రుచి చూడండి!
శ్రీ వెంకట రెడ్డి స్వచ్ఛమైన నేతి మిఠాయిలు
కోఠీ మరియు సిటి బస్ స్టేషన్, హైదరాబాద్.

శుభకార్యములకు మావద్ద అన్నిరకముల దుస్తులు సరసమయిన ధరలకు లభించును సందర్శించగలరు
SREE SREE VENKATESHWARA CLOTH STORE
BARKATPURA, OPP. TOURIST HOTEL. HYDERABAD-27. PHONE: 56530

వేసవికాలానికి సరిపడే పిల్లల బుష్‌షర్ట్స్, ప్యాంట్స్ లాంగ్ కుర్తా, పైజమాలు, బాబా స్యూట్స్ ....
కొత్త స్టాకులలో లభించు చోటు:
ఆర్. జి. బుల్‌చంద్ & కం.
తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్-500001.
ఫోన్ : 223578
ప్రతి రోజూ రాత్రి 8—30 గంటల వరకు షాపు తెరచి ఉంచుదును.



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**

ప్రజా పనులు - రహదార్లు మరియు భవనముల శాఖ

**చిట్ టెండర్ నోటీసు నెం. 6/81-82 తేది 14-5-81**

ఈ దిగువ షెడ్యూలులో నుదహరింపబడిన పనులకు అమలు కంట్రాక్టు పద్ధతిలో పీలుచేయబడిన టెండర్లు యీ దిగువ సంతకమందారునిచే తేది: 26—6—1981 సాయంత్రము 3.00 గం.ల వరకు తీసుకొనబడే, అదే రోజున సాయంత్రము 3.15 గం.లకు తెరువబడును.

సదరు పనులకు ఎదురుగా సూచింపబడిన తరగితి, మరియు అర్హత తరగితులు కాంట్రాక్టర్లు యీ విధమైన పనిచేయుటలో అనుభవమును పొందిన రుజువులు మాత్రమే టెండర్లు పెట్టుటకు అర్హులు.

టెండరు పెట్టగోరు అభ్యర్థులు షెడ్యూలు ఖరీదు నిమిత్తము ప్రతి షెడ్యూలునకు రు. 104—25 పైసలు చొప్పున పనికి ఎదురుగా సూచింపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి వారి పేర్న ఏదైన ఒక ప్రభుత్వపు ట్రెజరీలో "882 పి.డబ్ల్యు. III అదర్ రిసిప్టు"పద్దునకు చెల్లింపవలయును. సదరు చలానా మూలయు రిజిస్ట్రేషను దాఖలా జతపరచి టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులకు తేది: 19—6—1981 లోగా చేరునట్లు పంపవలెను.

టెండరు షెడ్యూలు తేది: 22—6—1981 వ తేదీ వరకు కార్యాలయపు పనిచేయు సమయములలో స్వయముగా కాని లేక అధికారముగా పొందిన ఏజంట్ల ద్వారా తీసి పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూలు పోస్టు ద్వారా కోరువారు వారు దరఖాస్తుతో 25 సెం. మీ × 40 సెం.మీ. ఖాళీకవరునకు సరిపడు పోస్టు స్టాంపులు అంటించి యివ్వవలయును. పోస్టు ద్వారా పంపిన షెడ్యూలు, అలస్యమునకు, చేరకపోవుటకు యీ క్రింది సంతకమందారుకు బాధ్యతలేదు. అన్ని టెండర్లనూ, ఏ ఒక్క టెండరునూ కాని నిరాకరించు అధికారము ఈ క్రింది సంతకమందారు కలిగియుండును.

| క్రమ సంఖ్య | పని పేరు | ధరావత్తు సొమ్ము: టెండరు పెట్టుటకు అవసరమైన జమచేయవలసినది | ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయమున జమచేయవలసినది | పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు | టెండరు షెడ్యూలు ఖరీదు | పని పూర్తి చేయుటకు నిర్ణయించబడిన కాలము | టెండరు పెట్టుటకు అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | కర్నూలు— గుంటూరు రోడ్డు కి. మీ. 182.8 నుండి 204.00 స్పెషల్ రిపేర్స్ చేయుట. | రు. 12,000 | రు. 8,000 | సరవరాపుపేట | రు. 104.25 | 9 నెలలు | రెండవ తరగతి & అపైన. |
| 2. | నెల్లూరు— గూడూరు రోడ్డు కి. మీ. 0.00 నుండి 30.00 స్పెషల్ రిపేర్స్ చేయుట. | 12,000 | 8,000 | —డిటో— | —డిటో— | —డిటో— | —డిటో— |

(సం) సూపరింటెండింగు ఇంజనీరు
రోడ్స్ & బిల్డింగ్స్ సర్కిల్, గుంటూరు.

DIPR No. 790/C2/Advt./81



Latest Arrivals for Marriages
VIMAL
A RELIANCE PRODUCT
SUITINGS
SHIRTINGS
SAREES &
DRESS MATERIALS
Visit twincities biggest VIMAL Showroom
BOMBAY SWADESHI STORES LIMITED (AIR-CONDITIONED)
Showroom No. 1 Mahatma Gandhi Road, Secunderabad - 500 003. Phone: 72864

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 - 1972)

## గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. వైశాఖ బహుళ అష్టమి.
1981 మే నం. మే 27 బుధవారం బహుళ అష్టమి ప. 2—00, ఆశ్లేషం సా. 4—53, వర్జ్యం రా. 11—03 ల 12—35 కు.
1981 మే నం. మే 28 గురువారం బ. నవమి ప. 12—27, పూ.భా. సా. 4—00, వర్జ్యం రా. 12—59 ల 2—29 కు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము[

శ్రీ దుర్మతి నామ సం. వైశాఖ బహుళ అష్టమి బుధవారం

## శ్రీ శైలం కుడికాలువ

శ్రీశైలం కుడి కాలువ కట్టుటానికి ప్రణాళికా సంఘంవారు అంగీకరించారు. ఇది మంచివార్త. దీనివలన రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు మరింత అభివృద్ధి చెందగలవు. చిరకాలంగా నీటి కరువుతో బాధపడే ప్రాంతాలు మారిపోవటానికి మంచి అవకాశం కలుగుతోంది. కుడికాలువ నిర్మాణానికి సుమారుగా రు. 220 కోట్లు కర్చు అవుతాయని అంచనా. దీని ద్వారా రాయలసీమ జిల్లాలకి 19 శతకోటి ఘనపుటడుగుల నీరు సరఫరా అవుతుంది. లక్ష హెక్టారులకి కొంచెం తక్కువగా భూమి సాగులోకి వస్తుంది. ఆంధ్రప్రదేశిలో నీటి పారుదల సదుపాయం కల మొత్త భూమి వైశాల్యం 1978-79 లో సుమారు 36 లక్షల 70 వేల హెక్టారులు ఉంది. అంటే, శ్రీశైలం కుడికాలువ కట్టడం చేత మూడుశాతం కన్నా తక్కువగానే అదనపు నీటి పారుదల సౌకర్యం ఏర్పడుతుందన్నమాట. జరగవలసిన అభివృద్ధి చాలానే ఉందని ఈ అంకె తెలుపుతుంది. శ్రీశైలం నుంచి మదరాసుకి 15 శతకోటి ఘనపుటడుగుల నీరు తీసుకొని పోగలిగే మరొక కాలువని నిర్మించటానికి ప్రభుత్వంవారు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దేశంలోని సంపద అన్ని ప్రాంతాలవారికి అందుబాటులో ఉండవలసినదే. అభివృద్ధి ఫలితాలు అందరికి లభించవలసినదే. చదువులు, ఉద్యోగాల విషయంలో కూడా భారతదేశంలో ఒక ప్రాంతంవారికి మరొక ప్రాంతంలో అన్యాయం జరగరాదని అస్సామ్ ఉద్యమం గురించి చర్చించేవారు కొందరు అంటూ ఉంటారు. ఇటువంటి అభిప్రాయాలు సమంజసమయినవనటంలో సందేహం లేదు. అయితే, మొదటినుంచీ ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలవారు కొన్ని రకాల విచక్షణలకి గురి అవుతున్నారంటే సత్యదూరంకాదు. ఈ రాష్ట్రానికి 19 శ. కో. ఘ. కాలువ నిర్మిస్తూ, పక్క రాష్ట్రంకోసం 15 శ. కో. ఘ. కాలువ నిర్మించాలని అనుకునేవారు తక్కిన విషయాలలోనూ ఇదే ఔదార్యం ప్రదర్శించగలరని ఆశించాలి. కృష్ణా, గోదావరి నదుల డెల్టాప్రాంతాలలో జరిగిన అభివృద్ధివంటిది ఆంధ్రప్రదేశిలోని ఇతరప్రాంతాలలోనూ జరగాలని అనని వారు ఎందరో ఉండరు. ఆంధ్రప్రదేశిలో నీటి కరువు అధికంగా ఉండే ప్రాంతాలు చాలా ఉన్నాయి. వీటి అవసరాలని తీర్చటం రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపేవారి ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. కొన్ని కారణాలవలన ఆంధ్రప్రదేశికి కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకమయిన పలుకుబడి ఉండవలసింది. ఇటువంటి పలుకుబడి ఉందనటానికి సాక్ష్యం ఏమీ కనపించటం లేదు. పరిశ్రమల స్థాపన విషయంలో తెలుగువారికి మొదటినుంచీ తగినంత న్యాయం జరగటంలేదు. వ్యవసాయంలో మంచిస్థానం సంపాదించుకున్న తెలుగువారికి ఎరువుల కర్మాగారాలు లభించేవికావు. ఈ రాష్ట్రంలో పెట్టాలనుకున్న పరిశ్రమలని పక్క రాష్ట్రాలకి మార్చారు. రైలు మార్గాలు, విమానాశ్రయాలు, రోడ్లు వగయిరాల విషయంలో ఆంధ్రప్రదేశికి తగిన న్యాయం చేకూరలేదంటే అతిశయోక్తి కాదు. అన్ని పరిశ్రమలూ, ప్రాజెక్టులూ రాష్ట్రంలో కొన్ని చోట్ల కేంద్రీకృతం కావటం శ్రేయస్కరం అని ఎవరూ అనలేరు. ఇక్కడ అధికారంలో ఉన్నవారు రాష్ట్రంలో వ్యవసాయానికి తోడుపడే ఏర్పాటులకోసం మరింత కృషి చెయ్యాలి. నీటిపారుదల, మురుగునీటి కాలువలు, ఎరువుల సరఫరా, రవాణా సదుపాయాలు ఇత్యాదులు పెరిగినప్పుడే ఆంధ్రప్రదేశి వ్యవసాయరంగంలో నుంచి అభివృద్ధి సాధించగలరు.

## నేపాల్‌కు విదేశీ సహాయం రెట్టింపు

ఖట్మాండు, మే 26:

నేపాల్‌లో టర్పంట్లైన్ తయారు చేసే కర్మాగారాన్ని రష్యావాళ్లు నిర్మిస్తుంటే చైనావారు ఒక కొత్త రోడ్డు నిర్మిస్తున్నారు. అమెరికా శాంతిసేన అనేక పాటశాలల్లో విద్యాలోధన చేస్తోంది.

అసలు ఈ దేశ ప్రజల నిత్య జీవితంలో విదేశీ సహాయం ఒక భాగమైపోయింది. 1978—79 నుంచి 79—80 కి ఈ దేశానికి అందిన విదేశీసహాయం రెట్టింపు అయింది. 1978—79 లో 86.4 మిలియన్ డాలర్ల విదేశీ సహాయం అందగా, 79—80 లో ఇది 167.5 మిలియన్‌లకు పెరిగింది. ఈ విదేశీ సహాయంలో సగం గ్రాంటులూనూ, సగం రుణంగానూ లభిస్తోంది. 1979—80 లో అన్ని దేశాల కంటే బ్రిటన్ ఇచ్చిన సహాయం ఎక్కువ. బ్రిటన్ తరువాత ఎక్కువ సహాయం చేసిన దేశం భారత్. బ్రిటన్ 16.9 మిలియన్ డాలర్లు ఇవ్వగా, భారత్ 12.2 మిలియన్ డాలర్లు ఇచ్చింది.

---

## నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన గుమస్తా ఉద్యోగుల అరెస్టు

భువనేశ్వర్, మే 26 :

ఇక్కడి సచివాలయం వద్ద అవరణలో వున్న నిషేధాజ్ఞ ఉత్తరువులను ఉల్లంఘించినందుకు 23 మంది ఉద్యోగులను అరెస్టు చేసినప్పటికీ నిరవధిక సమ్మె కొనసాగించాలని ఒరిస్సా గుమస్తా ఉద్యోగుల నాయకులు నిర్ణయించారు.

గుమస్తా ఉద్యోగులు సమ్మె అరంభించి శుక్రవారం నాటికి 8 రోజులయింది. జీతాలు పెంచాలని, హోదా ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# విశాఖ నగరాభివృద్ధి సంస్థ బృహత్ ప్రణాళిక

ఆగ్నేయ ఆసియా దేశాలలో ఏ పట్టంకూడా విశాఖపట్టం అంతవేగంగా జనాభాలో కాని, విస్తీర్ణంలో కాని పెరగడం లేదని అక్కడి రాజ్యసమితిని నిపుణులు అభిప్రాయపడ్డారు. దీనికి కారణం పారిశ్రామికంగా విశాఖపట్టం పెరుగుతున్న తీరు, గత కొద్ది సంవత్సరాలుగా విశాఖపట్టంలో వెంకట్పిన భారీపరిశ్రమల మాటఅటుంచి, ఇటీవల కాలంలోతెరచిన అవుటర్ హార్బరు పట్టణాన్ని త్వరితగతిని పెంచడానికి మరికొంత దోహద పడింది. ఈ పెరుగుదల ఇంకా తట్టుకోకుండానే రు. 3000 కోట్ల వ్యయం కాగల విశాఖ ఉక్కుకర్మాగార నిర్మాణం చేపట్టడం పరిపాలనా వ్యవస్థకి అనేక సమస్యల్ని కల్పించింది.

విపరీత వేగంతో పెరుగుతున్నవిశాఖ సమస్యలలో ముఖ్యంగా పేర్కొనదగినవి పట్టణ జనాభా పెరుగుదల, అస్తవ్యస్తంగా పెరుగుతున్న పట్టణం, నివాస గృహాల కొరత, మురికి వాడల పెరుగుదల అని చెప్పవచ్చు. ఈ ప్రధాన సమస్యల్ని ఎదుర్కొని కొంత వరకూ పరిష్కారం చేయడానికి నగరాభివృద్ధి సంస్థ తన పథకాలని రూపొందించింది.

ఈ సంవత్సరం అనగా 1981—82లో తమ పథకాలు అమలు పరచడానికి నగరాభివృద్ధి సంస్థ రూ. 105కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించింది. ఇందులో సంస్థ చేపట్టిన పథకాలకి ప్రాథమిక చర్యలు తీసుకోవడానికి రూ. 241లక్షలు, గృహ సముదాయ నిర్మాణ పథకానికి రు. 255 లక్షలు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి రూ. 67 లక్షలు, సంస్థ పరిధిలో ఉన్న ఇతర పట్టణాల అభివృద్ధికి రూ. 60 లక్షలు. వివిధ పథకాల అమలుకి కావలసిన స్థల సేకరణకి రూ. 157 లక్షలు, రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమాలకి రూ. 27 లక్షలు, పరిసరాల అభివృద్ధి చేసే కార్యక్రమాలకి రూ. 20 లక్షలు చెట్లను నాటి పట్టణాన్నిసుందరవంతంగా చేసే కార్యక్రమాలకి రు. 50 లక్షలు, జనతా బజార్లు స్థాపించడానికి రు. 17 లక్షలు, బర్మా కాందిశీకులు, మురికి వాడలలో నివసించే వారికి, ఉక్కు కర్మాగారం నిర్వాసితులకి పునరావాస కార్యక్రమాలకి మొత్తం రూ. 25 లక్షలు ఖర్చు చేస్తారు. ఇది కాక ఈ సంవత్సరం బడ్జెట్‌లో పిబ్బంది, అప్పుల వాయిదాలు, అప్పులపై వడ్డీలకి మొత్తం రూ. 80 లక్షలు వ్యయం అంచనా వేశారు. ఈ మొత్తంలో విజయవగరం, అనకాపల్లికి సంబంధించిన మొత్తాలుకూడాఉన్నాయి.

విశాఖపట్నంలో ప్రభుత్వ దృష్టిని అంతగా ఆకర్షించని సమస్య ఒకటి ఉంది. అది మధ్య తరగతి పౌరుల వసతి సదుపాయం సమస్య. ప్రభుత్వ సంస్థలు చేపట్టిన గృహ నిర్మాణ పథకాలలో వాలు గింట మూడింతలు దళిత వర్గాల కొరకే ఉంటున్నాయి. విశాఖలోజనాభాపెరుగుదరతంలో సూటికి పది శాతం పౌరులకి కూడా ప్రభుత్వం గృహ వసతి సదుపాయం కల్పించలేక పోతున్నది. నగరాభివృద్ధి సంస్థవారు, రాష్ట్ర హౌసింగ్ బోర్డువారు నిర్మిస్తున్న గృహ సముదాయాలు పెరుగుతున్న పౌరులవసరాలకి మాత్రం కూడా తీర్చ లేక పోతున్నాయి. ఈ సంస్థలు నిర్మించే గృహాలే తక్కువ, అందులో ఎక్కువ శాతం దళిత వర్గాలకే ఈయడం జరుగుతోంది. అటు ధనికులు వలె స్వంత గృహాలు నిర్మించుకోలేక, ఇటు దళిత వర్గాల వలె ప్రభుత్వ సహాయం అందక మధ్యతరగతి పౌరులు వివరితమయిన యిబ్బందులకి గురి అయి వలసమలం అయిపోతున్నారు. ఇళ్లు అద్దెలకిచ్చేవాళ్లూ అద్దెలకి ఉన్నవాళ్లని పెట్టే ఇబ్బందులు ఇన్ని, ఇన్ని కావు.

ఇళ్ల అద్దెలని అదుపులో ఉండచడానికి అద్దెల వాళ్ల ఇబ్బందులను తొలగించడానికి "రెంటు కంట్రోలర్" అంటు ఒక శాఖ కలెక్టర్ కార్యాలయంలో ఉంటుంది. ఇది వేతి బీరకాయ వలె ఉంటుంది. దీని వల్ల పౌరులకి ఏ విధమయిన ఉపకారం లేదు. ఈ "రెంటు కంట్రోలర్" చేసే దల్లా ప్రభుత్వ ఉద్యోగులు కొందరి కోసం కొన్ని స్వంత ఇళ్లని ఆక్రమించుకొని, ఇతర్లకి రూ. 400 లు అద్దె పచ్చే ఇళ్లకి రు. 100లు చెల్లిస్తూ, అద్దె సంవత్సరాల తరబడిపెంచక,ఇల్లు సంవత్సరాల తరబడి వదంకా, ప్రభుత్వానికి సహాయపడుతూ ఉంటారు. కనీసం మధ్య తరగతి వారికి కూడా ఈ "రెంటు కంట్రోలర్" ద్వారా ఒక్క ఇల్లు అందదు. విపరీతంగా అద్దెలు పనూలు చేస్తున్నవి ఇళ్ల యజమానులను కంట్రోలు చేసే అధికారం కూడా ఈ "రెంటు కాంట్రోలర్"కి లేదు. ఎవరి బాధలు వారు పడవలసిరదే!

ఇంకా కొన్ని దశాబ్దాల పాటు ప్రైవేటు ఇళ్లల్లో ప్రజలు అద్దెలకి ఉండకతప్పదు. కనుక ఇళ్ల యజమానులు ఇళ్లని ఉన్నవాళ్లని పెట్టే ఇబ్బందులనుండి కాపాడే నిబంధనలు కొన్ని రూపొందించి, ఆ నిబంధనలని పటిష్టంగా అమలుపరచే ప్రభుత్వ శాఖ ఒకదాన్ని రూపొందించడం అవసరం. అటు తరువాత కొత్త ఇళ్లు కట్టి ప్రజలకి ఇచ్చే కార్యక్రమం చేపట్టవచ్చు.

ప్రస్తుతం ఉన్నవ్యవస్థలో ఇబ్బందులు పడడం అనేది ఒక్క అద్దె వాళ్లకే పరిమితం అయి ఉండడం లేదు. పట్టణంలో పౌరులు దినదినం ఎదుర్కొంటున్న మరి కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. వీటితో ఎక్కువ సమస్యలు నగర పాలక సంస్థ, నగరాభివృద్ధిసంస్థ పరిధిలోకి వస్తాయి. ఈ సమస్యల పరిష్కారానికి ముందుగా కార్యక్రమం చేపట్టి, తరువాత అభివృద్ధి కార్యక్రమాలకి పూనుకోవడం విజ్ఞత అనిపించుకుంటుంది. నగరాభివృద్ధి సంస్థని నడుపుతున్న శ్రీ ద్రోణం రాజు సత్యనారాయణ ఎం.ఎల్.ఎ., (వైస్ చైర్మన్) నగర పాలక సంస్థని నడుపుతున్న ఎస్. వి. ప్రసాద్ ఐ. ఎ. ఎస్. (ప్రత్యేకాధికారి), వారిద్దరికి అన్ని విధాల సహాయ, సహకారాలని అందిస్తూన్న జిల్లా కలెక్టర్ శ్రీ పి.ఎస్. రావు ఈ వాస్తవాన్ని గ్రహిస్తే అనేక సమస్యలలో సతమతం అవుతున్న పట్టణ పౌరులకి సహాయపడిన వారు అవుతారు.

— జి. ఎస్. ఎల్. మూర్తి

## ఆత్మహత్యలు!!

ఏమిటీ విపరీతం! ఇంత తరచుగాలత్మహత్యం వార్తలు. అంతకంతకు అధికమయి పోతున్నాయి కూడా. అధిక విద్యావంతులూ, మేధావులై వెలసినవారూ మంచి ఉద్యోగాల్లో ఉన్న వారు కూడా ఇలా ఆత్మహత్యలకు తలపడడం ఆరోగ్యకరమైన చిహ్నం కాదు.

1972 లో అని గుర్తు, రాజధాని నగరంలో సుప్రసిద్ధుడైన ఒక స్టైలిస్టు చేసుకున్న ఆత్మహత్య వార్త అనేకానేక మంది మేధావుల్ని చలితుల్ని చేసింది. మేధావిగా జీవిస్తున్నవాడు— మంచి విద్యావంతుడు, అందకు మించి ప్రజ్ఞావంతుడు, తరుణ యువ్వనుడు,




స్థితి మంతుడు, భార్యతో కాపురం సాగిస్తున్నవాడు, ఉజ్వలమైన భవిష్యత్తు కలవాడు, దేశంలో అత్యల్ప సంఖ్యాకులు మాత్రమే అనుభవించే అరుదైన అదృష్టంగల ఆసామి, ఏదో కోర్కె నెరవేర్చుకోలేని అవజయాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం, కారణాలేవైనా పరే ఆలోచించడానికే ఆశ్చర్యం కలిగించే విషయం.

అన్నీ ఉండి ఆయన అలా చేస్తే, కొద్ది రోజులలోనే, ఏమీ లేక మంగాయన, 28 ఏండ్ల యువకుడు కళాశాలలో అచార్యుడుగా పని చేస్తున్నవాడు ఆత్మహత్య చేసుకుని, భార్యని, అల్లారుముద్దు బిడ్డల్ని అనాథలుగా చేశాడు, ఉన్న ఉద్యోగం పోయి జీవనాధారం నష్టమిల్లడం. ఎన్ని ప్రయత్నాలు చేసినా అన్నీ వ్యర్థమై నిరుద్యోగ జాడ్యంతో నీరసించి పోవడం, మన్నికతప్పిన హృదయం కంవాడు తట్టుకోలేని బాధ పడతాడు నిజమే. అందులకు ఆత్మహత్య మాత్రం శరణ్యం కానేరదు. ఏ భార్యా బిడ్డలను పెంచలేక బాధ పడి ఆ పనికి దిగజారిపోయాడో ఇప్పుడు వాళ్లగతేం కాను? వాళ్లమీదున్న ప్రేమ పాపభీతుడ కన్నాతన నూనపనిక వ్యథ నుంచి విముక్తి కావాలనే స్వార్థమే మెండుగా గోచరిస్తుంది ఆ నేపథ్యంలో. ఇలాంటి ఆత్మహత్య వార్తలు ఇంకా, ఇంకా వింటూనే ఉన్నాం ఈ మధ్య మరీ తరచుగా! లకలి బాధలతో, ప్రేమ తగాదాలతో, గృహచ్ఛిద్రాలతో, అపజయాలతో, అనేకాలతో, అసంఖ్యాక ఆత్మహత్యలు!

శిక్ష వూరికి వాకుండానే శైలజ మంచి పారిపోయిన వేరవ్యక్తుడు వేరొకచోట పట్టుబడి అసలు శిక్షకు తోడు, పారిపోయిన వేరానికి మరో శిక్ష కూడా అనుభవించక తప్పట్లు జీవితం అంతం కాకుండానే శరీరమనే బందిఖానాలో ఉన్న జీవాన్ని, ఆత్మహత్య పేర అవలకు తరిమేస్తే ఆసామి కూడా అధిక శిక్ష అనుభవించక తప్పదన్న సత్యం గ్రహిస్తే ఇంత మంది ఇలా ఆత్మహత్యలకు పాల్పడడం అనిపిస్తుంది. జీవితంలో ఓటమిని మెట్లుగా చేసుకోగల వ్యక్తి గెలుపు మేడ విజయవంతంగా చేరుకుంటాడు. మన దేశంలోనే గాక, ప్రపంచ సంపన్న దేశాలలో అందులోనూ సంపన్న కుటుంబాలలో ఎందుచేత, ఈ ఆత్మహత్యలు పెచ్చుగా ఉంటున్నవో తీవ్రంగా యోచించ వలసిన తరుణం మించి పోతున్నదో యేమో!? ప్రపంచ దేశాలలో అధిక జీవన స్థాయిగల స్వీడన్ దేశంలో ఆత్మహత్యలు అధికం కావడమే గాక ఆ యేటికాయేడు ఆసంఖ్య అధికతరమవుతున్న వార్త వినడానికే విడ్డూరం!

ప్రపంచ మేధావులూ, విద్యా వేత్తలూ మానసిక శాస్త్రజ్ఞులూ, మనీషులూ ఎంత తొందరగా తీవ్ర యోచన చేసి, మనిషి మనిషిగా మనగలిగేలా అభివృద్ధి చెందడానికి విద్య రంగంలోనూ, పారిశ్రామిక ఆర్థిక రంగాలలోనూ మనలిక పైన మార్పులూ, చేర్పులూ ప్రవేశపెట్టగలగడానికి తోడ్పడితే,అంత తొందరలోనూ మేలు చేకూరుతుంది జాతికి.

— మేకా సుధాకరరావు

## లేఖలు

### ఏది పాపం? ఏది పుణ్యం?

ఆర్యా, రాను రాను ప్రతి చోటా దొంగతనాలు, హత్యలు, మోసాలు పెరుగుతూన్నట్లుగానే మనుషులలో భగవంతుని యెడల విశ్వాసం కూడా తగ్గిపోతుంది. ఏప్రిల్ 4ఆంధ్రపత్రికలోని తిరుమలలోని హుండీ దొంగతనం గూర్చిన వార్త చదివి దిగ్భ్రమ చెందాను. దేవాలయాల్లోని దేవుని హుండీలోని డబ్బు దొంగిలించడం, దేవుని వెండి,రాగి ఆభరణాలను దొంగిలించడం,దేవుడి విగ్రహాలనుపత్తికి పోవటం జరుగుతున్నాయి. ఇది జాతి ఆరోగ్యానికి అశుభ సూచన.

నిజానికి సమస్యుడీ హిందూ దేవాలయాన్ని పడగొట్టాలనుకుంటే చిన్న తనంలో చరిత్ర పాఠ్యాంశాల్లో చదివాము. హైందవులు ఉండి దేవుని సొమ్ముని తస్కరిస్తున్న వీరి పోటోలు తిసి, తిరుపతిలో ముఖ్యమైన ప్రదేశాల్లో పెట్టాలి. బ్యాంకు దొంగతనాలు చేసిన వారి పోటోలు బ్యాంకులలో పెట్టినట్లుగా! అలానే దేవుని సొమ్ము దొంగిలించిన వారిని ప్రతి రోజు కాలిబాటన ఏడు కొండలూ ఎక్కించాలి. అది ఈ రోజుల్లో వారికిచ్చే దండన. పై లోకాల్లో వారి పాపాన్ని బట్టి ఏ దండనో మనకు తెలియదనుకోండి.

గొట్టాపు దుర్గారావు, 21వ వార్డు, పెద్దింటివారి వీధి, ఏలూరు—534002.

### మానభంగాలు

ఆర్యా, అది నుండి మన దేశం పతివ్రతా పనులకు నిలయమని పేరు పొందింది. ఆనాడు స్త్రీలపై కిరాతక చర్యలు సాగించిన దేవకులు చాలా అరుదు. కాని యీనాడు స్త్రీలపై అత్యాచారాలు జరిగే అవకాశాలు కోకల్లలు. ఒక ఉన్నత కుటుంబ మహిళ ప్రధానిగా కలమన దేశంలో పుట్టిన మెపుడు భారత స్త్రీలుగా చెప్పుకోటానికి సిగ్గు పడుతున్నాం. ముఖ్యంగా బలహీన వర్గాలపై ఎక్కువగా ఇటువంటి కీచక చర్యలు జరగటం గమనార్హం.

శాసన సభలో పోలీసు పద్దును ప్రవేశపెడుతూ హోం మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి వెల్లడించిన లెక్కల వివరాలు గమనిస్తే మన రాష్ట్రంలో పెరిగిపోతున్న మానభంగాల వల్ల మన రాష్ట్రంలో స్త్రీల ధన, మాన , ప్రాణాలకు తగిన భద్రత లేదని చెప్పనవసరం లేదు. మానభంగం జరిగిందని స్త్రీ రుజువు చేసుకోవటం కంటె, మానభంగం చెయ్య లేదని పురుషుడే రుజువు చెసుకోవాలి. అప్పుడే స్త్రీ జాతికి రక్షణ కలుగుతుంది.

శ్రీమతి మాదాసరి శాంతాబాయి, కొత్త సుగారీ కాలనీ, చిలకలూరిపేట, [గుంటూరు].

### నాటకాలు

ఆర్యా, మొన్న కాకినాడ యంగ్‌మెన్స్ హోప్ క్లబ్ వారి స్వర్ణోత్సవాల సందర్భంలో శ్రీ భమిడిపాటి రామకృష్ణగారు చెయించిన త్యాగం కాలేజీలో ఇంటర్ మీడియెట్ నుండి పార్ట్—1 ఇంగ్లీషులో ఇంగ్లీషు నాటకం పెడుతున్నట్లే పార్ట్—2తెలుగులో తెలుగు నాటకం కూడా పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించ చేసినది. చాలా సముచితం, సమంజసం.

అది ఆధునిక నాటకం ఐతే దేశంలో నేడేర్పడిన తెలుగు నాటక రచయితల కొరతను తీర్చగలదు కూడా.

దీనితోపాటు నాటక అభివృద్ధికి థియేటర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సు కూడా కాలేజీలో పార్ట్—3లో ఒక భాగంగా ప్రవేశపెట్టడం అవసరం. ముఖ్యంగా రాజమండ్రి కాకినాడ వంటి పట్టణాలలో నాటకశాలలున్నాయి గనుక ఇక్కడి పి.జి. కోర్సులను అనుబంధంగా థియేటర్ ఆఫ్ ఆర్ట్స్ డిప్లొమా కోర్సులు పెట్టవచ్చు.

పడాల రామకృష్ణారెడ్డి, ఇ.ఇ.ఓ., ప్రకాశనగర్, రాజమండ్రి—3.

### హిందూ ధర్మరక్షణ సంస్థ

ఆర్యా, గుంటూరులో 28—3—81 నుండి 5—4—81 వరకు తిరుపతి తిరుమల దేవస్థానం వారు శ్రీ వేంకటేశ్వర సప్తాహ మహోత్సవములను దివ్యంగా నిర్వహించారు.

ఉష్ట్రశ్రీవారు కావాల్సికి మూల రామాయణమునుకు ఈడు రోజులపాటు చక్కగా ప్రవచించారు. అగ్రిపర్వములపై వివిధములయిన వారు చేయు దుష్ప్రవర్తనములను, శాస్త్ర పాండిత్యము లేక వక్ర మార్గమును ప్రవర్తించు నాస్తికుల పేరు వాదమును తీవ్రముగా ఖండించారు.

ఈ సప్తాహ మహోత్సవములలో పాల్గొన్న ఉపన్యాసకులు, కథకులకు, ఇతర కళాకారులకు, నిరాహకులకు శ్రీ బ లాజెసెనముల వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఈ విధంగా సనాతన హిందూ ధర్మ పునరుద్ధరణ కార్యక్రమాలు రూపాల్పల దేశమంతటా విస్తృతంగా జరగాలని, క్షీణించిపోతున్న హిందూ ధర్మములను పునరుజ్జీవితం కావాలని అశిద్దాం.

పిపాటి వెంకటరమణ [బి.ఎస్.సి.], భరద్వాజనగర్, గుంటూరు—1.

### దుర్గాబాయిదేశ్‌ముఖ్

ఆర్యా, స్వాతంత్ర్య సమర యోధురాలు, ఎమ్యెల్యే సంఘ సేవికురాలు, కార్యదీక్షాపరాయణురాలు,నిస్వార్థపరిపాలన, నిరంతర స్త్రీజన్మోద్ధరణకై పాటుపడిన వనిత, అనేక అవార్డుల గ్రహీత అయిన శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్ మరణం తీవ్ర విచారాన్ని కల్గించింది. ఆమె మరణంతో భారతదేశం గొప్ప వ్యక్తిని, ఉన్నతాదర్శాలని గల మహిళను కోల్పోయింది. వివిధ ప్రజా సంస్థలలో ఆమెకు గల పరిచయం మహాపరమయినది. శ్రీమతి దేశ్‌ముఖ్ మనలో లేకపోయినా, ఆమె ఎగురవేసిన కీర్తిపతాక భారతదేశంలో ఎప్పుడూ ఎగురుతూనే ఉంటుంది. శ్రీమతి దేశ్‌ముఖ్‌గారి ఆదర్శాలను నేటి వనితలు అలవరచుకోవడం ద్వారా ఆమెకు ఉత్తమ నివాళులనిచ్చిన వారవుతారు.

ఆత్రేయపురపు శ్రీరామ్, అంతర్వేది పాలెం, రాజోలు తాలూకా [తూ. గో.] 533252

### టి.ఏ. డి.ఏ. లు

ఆర్యా, ప్రభుత్వం ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష పేపర్లద్దిందుకు "స్పెట్ వేల్యూషన్ సెంటరు"లో ఉపాధ్యాయులకు టి.ఏ., డి.ఎ.లు మెమెంటనే అక్కడికక్కడే చెల్లించుచున్నది. కాని పబ్లిక్ పరీక్షలు నిర్వహించినప్పుడు సెంటర్లలో ఇన్విజిలేటర్లుగా వచ్చిన ఉపాధ్యాయులకు మాత్రం బిల్లు చేసి డి.ఇఓ. ఆఫీసుకు పంపటం జరుగుతుంది. ఆబిల్లు పాసై రావడానికి సుమారు ఒక సంవత్సరం కాలం పడుతుంది. అటుపైన దానిని ట్రెజరీ పాసుచేసి సొమ్ము చెసుకోవటానికి మరి కొంత కాలం పడుతుంది. ఈ విధంగా ఉపాధ్యాయులకు సొమ్ము చేరటానికి అలస్యం అవుతుంది. ఇది ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉంటుంది.

పరీక్షలు ప్రారంభం అయిన్నట్లలో ఉపాధ్యాయులకు టి.ఏ., డి.ఏ.లు మెమెంటనే లక్కడికక్కడే చెల్లించు ఏర్పాటు చేయవలెను.

అనుపోజు లక్ష్మీనరసింహమూర్తి, కార్యదర్శి, ఉపాధ్యాయ వందిత పరిషత్,సాల్వీపురం, [ప్రాంతీయశాఖ] [విజయనగరం].

### అమర చిత్రలేఖనములు

ఆర్యా, చిత్ర కళాభిమానులందరు, ముఖ్యంగా శ్రీ అంకాల సుబ్బారావు చిత్రాల గురించి తెలిసినవా రెవరైనా, శ్రీమతి అంకాల సుందరి దేవిగారి లేఖ చదివినాక కళాలోకం ఎట్ల ప్రభుత్వంవారి వైఖరికి మనస్సు చివుక్కుమనుంటుంది. శ్రీమతి సుందరాదేవిగారి ఉత్తరం వల్ల ఏ ప్రజా ప్రతినిధి ఏ కళాకారునికి స్పందన కలుగకపోయినా, ఆంధ్రుల అభిమాన రాజకీయుడైనా, నిజమైన ప్రజా ప్రతినిధ్యానికి అర్హతగల ఏకైక వ్యక్తిగా పూజ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి లేఖ మహాలాంటి కళాప్రియులకు సంతృప్తి కలిగించింది.అయిన గనుక లెజిస్లేచర్లో ఉండి ఉంటే ఈ విషయాన్ని అసెంబ్లీలో చర్చ నీయాంతంగా చేసి, ఆంధ్ర చిత్ర కళాసంగానికి నడుకుటాయిమానమనదగిన శ్రీ సుబ్బారావుగారి చిత్రాల గురించి ఆచూకీ తీయించి శ్రీ సుబ్బారావుగారి కుటుంబానికే గాక యావదాంధ్ర కళారంగానికే ఎనలేని సహకారం చేసి ఉండేవారు.

శ్రీమతి యెడిది ఎరలక్ష్మి, క్రొవ్వి చింతల పుడి, మమిమ్మిడివరం తాలూకా, [తూ. గో.].

### వాక్యం-పేరా-నవల

ఆర్యా, మీరు మహిళావాణి కోసం ప్రకటన యిచ్చినపుడు, మీరిచ్చిన ఏదాలకు అభిప్రాయవ్యాక్యాలు కోరారు.కాని ప్రస్తుతం ఆ శీర్షికలో అభిప్రాయాలు పేరాలుగా తయారయాయి. ఆ తరువాత కథానికలుగా, కథలుగా, నవలలుగా తయారవవు కదా!...

కోట వెంకటరమణ, బి. కామ్., జమాఖీధి, బరంపురం— 760 009.

### పిలుపు బాగా లేదు

ఆర్యా, మొన్న జీవితబీమా సంస్థ కార్యదర్శి శ్రీ పిల్లా ఎల్. ఇ. సి. కార్మికులను [క్లాసు 3, క్లాసు 4 వాళ్లను] సమ్మెకు సిద్ధంగా ఉండవలసిందిగా విజయవాడలో పిలుపు ఇచ్చారు. అయిన తన ప్రసంగంలో ఎల్. ఇ. సి. సంస్థలోని క్లాసు 3 కార్మికులకు నెలకు రు. 2000లు వస్తుందని, రూపాయి విలువ 17 పైసలకు పడిపోయిందని, అలాంటప్పుడు అది వారికి సంజీవినిపనికి కూడా చాలదని అన్నారు. అలాగయితే రైల్వే, తంతి తపాలా మొదలగు కేంద్ర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వంలోని క్లాసు 3 ఉద్యోగులకు వెంకటరు. 1000 లు కూడా రాదమనేదేదు. దేశమంతా ధరలు పెరిగినప్పుడు వారికి చాలడం లేదు. అలాంటప్పుడు ఎల్. ఇ. సి. వారికి బోనసు అది యివ్వవలసినదనుకోవాలి. ఎందుకంటే వారి జీతాలు ఎక్కువ గనుక [అన్ని సంస్థల కంటే].

ఎస్. వి. బి. రంగారావు, రైల్వే క్వార్టర్సు, రాజమండ్రి.

### "ధైర్యశాలి"

ఆర్యా, 11.5.81వ తేది ఆంధ్ర పత్రికలో మహిళావాణి శీర్షికన ఒక పాటకురాలు తమ అభిమాన రాజకీయ నాయకుడు వారుకురాలు] గురించి వ్రాస్తూ ఏగేలు తర్వాత అంటి ధైర్యశీలిగా శ్రీమతి ఇందిరాగాంధిని పేర్కొన్నారు. అయితే అసలైన ధైర్యశాలిగా ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారిని మరిచినట్లున్నారు.

ఎ. రాధిక, అంతర్వేదిపాలెం. (తూ. గో.)

## మనసినిమాలు

మన సినిమాలు శీర్షిక క్రింద ప్రచురించిన లేఖలు వ్రాసిన వారికి ఇస్తున్న పారితోషికం బదులుగా ఇకపై ఒక వెల రోజాలపాటు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.

సినిమా మాఊరిదే.
చూసింది! నేను
వీడిని ఆ

# మలేషియా మహాసభలు-సమీక్ష-2

ద్వితీయ ప్రపంచ తెలుగు మహా సభ రెండవ [15వ తేది]నాటి కార్యక్రమం మహాసభ ప్రతినిధుల పరిచయంతో సివిక్ సెంటరులో ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించగా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి కీ. శే. జి. రాజారాం ముఖ్య అతిథిగా ఉన్నారు. భారతదేశం నుంచి వచ్చిన ప్రముఖులను ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పరిచయం చేశారు. వీరిలో మంత్రులు, నాయకులు, ప్రతిపక్ష నాయకులు, విశ్వవిద్యాలయోధ్యాపకులు, ఆచార్యులు, గోష్ఠులలో పాల్గొనే ప్రముఖులు, కవులు, గాయకులు, కళాకారులు ఉన్నారు.

మలేషియాలో ఆంధ్ర సంఘంలోని 16 శాఖల కార్యకర్తలను ప్రధాన కార్యదర్శి శ్రీ మదిని సోను నాయుడు పరిచయం చేశారు. మలేషియా ఆంధ్ర సంఘ స్థాపకులలో ఒకరయిన శ్రీ వేటేటి దుర్గయ్యను పరిచయం చేసినప్పుడు సభలో హర్షధ్వానాలు చేశారు. సింగపూర్ నుంచి వచ్చిన బృందానికి శ్రీమతి పెరుమాళ్లు నాయకత్వం వహించారు.

మలేషియాలో తెలుగువారు మలేషియా పౌరులు కనుక వారికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. వారు తమ మాతా భాషేతర సంస్కృతులను విడనాడక మలేషియా పౌరులుగా గౌరవస్థానం సంపాదించుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఈ ప్రపంచ తెలుగు మహాసభ మలేషియాలో జరుపుకోవడంలో వారు చూపిన శ్రద్ధాసక్తులు ప్రశంసార్హాలు. తమ తెలుగు సోదరులు ఈ దేశంలో ఎలాటిఅభివృద్ధి సాధించారో చూచి ఆనందించడానికి ఇంతమంది ప్రతినిధులు మలేషియా వచ్చారు అని శ్రీ గోపాల రెడ్డి అంటూ, ఈ మహాసభలు ఇక్కడ జరగడం ఆంధ్రుల సాంస్కృతిక చరిత్రలో మరొక అధ్యాయం అని వర్ణించారు. ప్రథమ మహాసభలను నిర్వహించిన ఇద్దరు ప్రముఖులు శ్రీ బంగారు వెంగళరావు, శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఈ సభలకు హాజరు కాకపోవడం పట్ల ఆయన విచారం ప్రకటించారు.

ఇది మలేషియా ఆంధ్ర సభలని ప్రారంభ సభలో ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య వర్ణించడాన్ని డాక్టర్ గోపాలరెడ్డి ప్రస్తావించి, ఆ మాటలు కొందరికి బాధ కలిగించి ఉంటాయని, తెలుగు మహాసభలో తెలుగుకు మించి మలే భాషలో ప్రకటనలు జరగడం కొంత విడ్డూరంగా ఉన్నా, స్థానిక పరిస్థితులను బట్టి ఇలా చేశామని కార్యనిర్వాహకులు వివరించారని, ప్రతినిధులకు వసతి, భోజన సౌకర్యాలలో కొంత లుబ్ధుంది కలిగినా, వాటిని పట్టించుకోవడం తగదని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చర్చాగోష్ఠులకు ప్రారంభం

పిదప డాక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షతవహించి సభాస్థలిలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖామంత్రి శ్రీ అగితం వీరప్ప చర్చా గోష్ఠులకు ప్రారంభోత్సవం జరిపారు.

గోష్ఠుల సమావేశకర్తలలో ఒకరైన డాక్టర్ ఈశ్వర గంగాధరం మలయా విశ్వవిద్యాలయంలో భూగర్భ శాస్త్రాధ్యాపకులు స్వాగతం చెబుతూ పరిశోధక వ్యాసాలను గురించి సంగ్రహముగా తెలిపారు.

ఉదయం చర్చాగోష్ఠులలో ప్రధానోపన్యాసం చదువవలసిన శ్రీ మోటూరి సత్యనారాయణ రాలేకపోయినందున ఆయన వ్యాసాన్ని డాక్టర్ చల్లా సత్యనారాయణ చదివి వినిపించారు. ఈ సదస్సులో మూడు భాగాలు ఉన్నవని మొదటిది మత, తత్త్వాలకు సంబంధించిందని, రెండవది సంస్కృతిని, సాంఘిక కావ్య క్రమాలను చర్చిస్తుందని,మూడవది సృజనాత్మక కళలకు సంబంధించిందని శ్రీ సత్యనారాయణ తమ వ్యాసంలో తెలిపారు. ఈ సదస్సు వర్గ విభేదం లేని సంఘ పునర్నిర్మాణాన్ని ప్రోత్సహించే భావప్రసంతి పుట్టుకకు కనుగొన దానికి తోడ్పడగలదని భావిస్తున్నానని పాత వ్యవస్థ తొలగి మాతన వ్యవస్థ ఏర్పడుతున్న ఈ సమయంలో పదాలు, అర్థ స్వరూపాలు నూతన వ్యాఖ్యను అభిలషిస్తున్నాయి అని, ద్వైదీ భావం లేని సంఘంలో పైనుంచి క్రింది వరకు నిలువెన నీలికలు ఉండడానికి వీలులేదని ఆయన అంటూ, ఏకం సత్ విప్రాబహుధా వదంతి అనే భారతీయ అభాణకం పరమార్థాన్ని తెలుగువారు అనుభవపిద్దం చేసుకోవాలని కోరారు.

ఈ సభల సందర్భంగా మలేషియా తెలుగు మహాజనులకు స్నేహపాయంగా శ్రీ బె. బాపురెడ్డి రచించిన నాద వేదాలు అనే గేయ కావ్యాన్ని డాక్టరు గోపాలరెడ్డి ఆవిష్కరించారు. పిదప శ్రీమతి సుశీలా గంగాధరం అంతర్జాతీయ తెలుగు సంస్థకు ఒక మెమెంటో బహూకరించారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టరు శ్రీ మాలేటి రామప్ప వందన సమర్పణ చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య అస్వస్థులుగా ఉన్నందున చర్చా గోష్ఠిలో కొంచెం సేపు పాల్గొని నిష్క్రాంతికై వెళ్లిపోయారు.

(ఇంకా వుంది.)

— తిరుమల రామచంద్ర

## సినిమారంగం

### రచయిత, దర్శక నిర్మాత (లయన్) విశ్వేశ్వరరావు

1930 ఏప్రిల్ 30 న నిన్నుకూరులో జన్మించిన విశ్వేశ్వరరావు పితామహుల గ్రామం గురజ. పెరిగింది గోసనంపాడులో. ముదివేముల్ల పిడిటీ స్కూలు, గుడివాడ హైస్కూల్ ఏలూరులో, ఇంటర్మీడియెట్, విజయనగరం మహారాజా కాలేజీలో బి. ఎస్., చదివారు. తాను చదివిన గుడివాడ హైస్కూల్లోనే తనకు చదువు చెప్పిన మాస్టార్లు ప్రక్కనే తాను టీచర్ అయ్యారు. మరికొంతకాలంపాటు గుడివాడలో జనతా ట్యుటోరియల్ ఇన్స్టిట్యూట్ పేర ప్రైవేట్ కాలేజి నడిపారు. 1954 ఆగస్టు 26న మద్రాసులో పాదం మోపారు. దర్శక నిర్మాత పి. పుల్లయ్యగారి వద్ద దర్శకత్వ శాఖలో అసిస్టెంట్‌గా కన్యాశుల్కం చిత్రంలో చేరారు. జయభేరి, వెంకటేశ్వర మహాత్మ్యం తెలుగు, తమిళం చిత్రాలకు పనిచేస్తూనే మరో వంకలక్ష్మీపురం రియల్ ఎస్టేట్ బిజినెస్ ప్రారంభించారు. 1959 ఏప్రిల్ 9న బాలనాగమ్మ చిత్రాన్ని తెలుగు నుండి తమిళంలోకి డబ్ చేశారు. ఇలా విశ్వశాంతి సంస్థ అవతరించింది. దరిమిలా పలు తమిళ చిత్రాలను తెలుగులోకి డబ్ చేశారు. భారీయెత్తున దేశోద్ధారకులు, కయితోట, నిలువు దోపిడి, పెత్తందారులు తీశారు. ఈ ప్రతి చిత్రంలోనూ ఒక విప్లవాత్మక సందేశం ఉంది. తన లయ యూనికు బాక్సాఫీస్ సూత్రాలు జోడించి, ఆ చిత్రాలు తీశారు. ఆ తరువాత ప్రజానీకాన్ని మేల్కొలిపేందుకు కొన్నిధ్యేయాలతో చిత్రాలు తీయదలిచారు. తీర్పు అనే ప్రయోగాత్మక చిత్రానికి దర్శకత్వం వహిస్తూ నిర్మించారు. పాటలన్నీ కూడా తానే రాశారు. ఈ చిత్రం గొప్ప సంచలనం కలిగించింది. పలుదేశాల ప్రశంసలు పొందింది. ఆంధ్ర ప్రభుత్వంచే వినోదపన్ను రద్దు చేయించుకొంది.విడుదలకు ముందే రాష్ట్ర ప్రభుత్వ బహుమతిపొందింది. ఈ కోవకు చెందిన తదుపరి చిత్రాలు 'హూర్రు', 'నగ్నసత్యం' త్వరలో విడుదలయ్యే బహుమతుల ప్రశం

లందుకున్న "హరిశ్చంద్రుడు" చిత్రం తర్వాత డబ్బు డబ్బు, నిశ్శబ్ద విప్లవ తరంగాలు, దేవుడు కట్టిన దేవాలయాలు, అగ్నిపర్వతం, కీర్తి —కాంతం — కనకం, చాక్లెట్ లేదీ చిత్రాల స్క్రిప్టులు సిద్ధంగా ఉన్నాయి. ఫార్ములాప్ లేకుండా చాలా పెద్ద బడ్జెట్‌లో ఈయన నిర్మించదలచిన సామ్యవాద చిత్రం కంచు బాగడా. ఈలలేగా మాదాల రంగారావు నిర్మించే విప్లవ శంఖం చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు.

— జి. వి. జి.

'భోగభాగ్యాలు' లో శ్రీదేవి

## కృష్ణంధాకాండ

యామిజాల పద్మనాభ స్వామి

### 21 వ సర్గ

తానిమో శోక సంతాపా శనై:
ప్రేరయ భామిని!
త్వయా పరిగృహీతోఽయ
మంగదశ్శాస్తు పేదివీమ్ 9

ఈ శోక తాపాలను మెల్లగా విడిచిపెట్టు. [దిగ్రమింగు] నీ పాలవలే ఈ అంగద కుమారుడు వానర రాజ్యాన్ని పాలించు గాక!

[సుగ్రీవుడు రాజ్యానికి వచ్చినా నీ మాటపల వనుపరించి అంగదుడి పేరు నీదవే వానరరాజ్య పాలన జరుగుతుంది.]

సంతతిశ్చయధా దృష్టా
కృత్యం యచ్చాపి సాంప్రతం
రాజ్ఞస్తత్క్రియతాం తావ
దేష కాలస్య నిశ్చయః 10

పుత్రి సంతతి కలిగినందుకు తగిన ఫలముగా పరలోక గతుడైన వాలికి ప్రస్తుతం చెయ్యవలసిన క్రియ జరపడం కర్తవ్యం అది ఆలోచించు.

సంస్కార్యో హరి రాజస్తు
అంగదశ్చాభిషిచ్యతాం
సింహాసనగతం పుత్రం
పశ్యంతీ శాంతిమేష్యసి 11

ఈ వానరాధిపతికి చెయ్యవలసే అపుర్వదైహిక క్రియలో కానీ అంగదుడికి వానరరాజ్య పట్టాభిషేకం జరిపించు. తండ్రి గద్దెపై కూర్చున్నవు కొడుకుని కళ్లారా చూస్తూ కాలక్రమాన మనశ్శాంతిని పొందుతావు.

—: జవాబు :—

సాతిప్య వచనం శ్రుత్వా
భర్తృవ్యసన పీడితా

## మా ఊరి సమస్య

ఈ క్రింది మా వూరి సమస్య వంటిన వారందరికి ఒక వెల రోజులపాటు ఆంధ్ర పత్రిక వంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి వంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.

### గోపవరం

మా వూరికి కరెంటు లేదు.
వంకదరు నీర వెంకటేశ్వరరావు, గోపవరం, [కృష్ణా], 521 205.

### భోగాలకట్ట

కరెంటు ఉంది కాని ఇక్కడ వీధి దీపాలు వెలగవు.
బి. నారాయణరెడ్డి, బి. సి. జంబి రెడ్డిగారి కుమారుడు, భోగాలకట్ట, నాగలూరు పోస్టు, తాడిపత్రి తాలూకా [అనంతపురం] 515 456.

### మసుపాక

400మంది జనం కల మా వూరికి బస్ సదుపాయం లేదు.
పి. శ్రీనివాస్, మసుపాక, సిరిపల్లి తాలూకా [కరీమ్ నగర్] 505302.

## ఇంటర్వ్యూ

జి జ్ఞా సి

### త్రిపురనేని వెంకటేశ్వరరావు

వర్తమాన సమాజం పురోగమించవలసిన ఆవశ్యకత ఎంతయినా కలదని అందరూ అంగీకరిస్తారు గదా. సమాజం భావజీవితంలోనూ ఆర్థికాది రంగంలలోనూ సమూలమైన మార్పులు రావాలని అనుకుంటున్నాం గదా! ఈ దశలో గురజాడ, వీరేశలింగం, వంటివారిని యుగకర్తలుగా పెర్కొన్నవుంది భావిస్తున్నారు. మార్క్సిజం, సోషలిజం పరిస్థితుల మార్పులు కొంటరి చిందులో. ఈ ఆలోచనా సరళితో గురజాడ, వీరేశలింగంపంతులు కన్న ముందు అసలు మనుషులకంగా చింతన చేసినవాడయినందున దేశీయ పద్ధతిలో యోచించి, ఆచరణ సాధ్యమయిన ప్రతిపాదన చేసిన వాడయినందున మనదేశంలోని సిద్ధాంత ప్రవక్తలతో వేమన స్థానం విశిష్టమైనదని సూచించడం నా ధ్యేయం" అని "నిత్యదాభిరామ వినుర వేమ" గ్రంథ రచయిత శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరించారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన ఇలా చెప్పారు : ఈ దేశంలోని ఆధ్యాత్మిక భావన లన్నింటినీ వేమన తరచి చూచాడు. వాటికి,వర్తమాన జీవితానికీ సంబంధంగాని, సమన్వయంగానీ లేకపోవడాన్ని గమనించి తనపరిధి వివిధ రంగాలలోని సమస్యలకూ అన్వయించేట్టు ఆచరణల దృష్టి గల సమగ్రమయిన సిద్ధాంతాలను వేమన ప్రతిపాదించాడు. ఐహిక జీవితంలో సంబంధంలేని ఆధ్యాత్మికతను ఈ దేశ ప్రవక్తలు ప్రతిపాదించారనే అపప్రథను వేమన్న ప్రతిభంగా తొలగించాడు.

వేమన కాలం గురించీ అతని పాండిత్యం గురించి అడిగిన ప్రశ్నలకు శ్రీ వెంకటేశ్వరరావు ఇలా చెప్పారు : ఆయన 17వ శతాబ్దం వాడు. వేమన గురించి ఇంతవరకూ కృషిచేసిన పండితులూ, పరిశోధకులు కంటే గొప్పపండితుడతడు. అతనికేమీ రాదన్న వారికన్నా అతనికి పాండిత్యం లేదన్న వారందరికన్నా కూడా గొప్ప పండితుడువేమన. అంత పండితుడై ఉండీ కూడా, అపండితుడనే భ్రాంతి కలిగించేటట్టు పామరులకు సయితం సులభశైలిలో అర్థమయ్యేట్టు సామెతలుగా ఉద్దేశపూర్వకంగానుసులభశైలిలో పద్యాలు వ్రాయగలడ్డ అతని గొప్పతనానికి ప్రబల నిదర్శనం. ఈ అంశాన్ని వెలుగులోనికి తీసుకురావటమే ఇంతకుముందు వేమన గురించి కృషిచేసిన వారికీ ఉదాతాభక్తిగా వేమన చేసిన కృషికీ ముఖ్యమయిన తేడా.

నాగార్జునుని శూన్యతా వాదానికీ వేమన ప్రబోధాలకూ సంబంధమేమిటని అడుగగా నాగార్జునుని బవుద్ధం సశించినప్పటికీ అతను ప్రతిపాదించిన శూన్యవాదాన్ని పెక్కు తాత్విక సిద్ధాంతాలలోకి గైకొనడం జరిగింది. ఇతర తాత్వికసిద్ధాంతాలలో మాయావాదం చోటు చేసుకోవడం మనకు బాగా తెలుసు. కాని శూన్య వాదం ఇతర తాత్విక సిద్ధాంతాలలో చోటు చేసుకున్న సంగతి మనకుసరిగ్గా తెలియదు.శూన్యవాదం కలపిన శైవాచార గిడాంపేకం ఉన్నాయి. వేమన తన తాత్విక అన్వేషణలో అనేక సిద్ధాంతాలను అనుసరించి అనులు తుదకు అద్వైతంలో నహో పెక్కు తాత్విక సిద్ధాంతాలను పరిహరించి శూన్యతా సిద్ధాంతాన్ని చేరుకున్నాడు. ఇలా తేలినవారు ఈ దేశంలో ఇంకా చాలామంది ఉన్నారు. కన్నడంలో అల్లమా ప్రభువు సిద్ధాంతం ఇటువంటిదే. వేమన కర్ణాటక అంతటా సంచరించారు. వీరశైవాన్నిభ్రష్టించుకున్నాడు అల్లమా ప్రభువు వీరశైవంలోని దృష్టి వైశాల్యాన్ని వేమన సాధించాడు అని ఆయన చెప్పారు.

వేమన బ్రాహ్మణ ద్వేషం గురించి



ప్రశ్నించగా బ్రాహ్మణుల స్వార్థాన్ని వేమన దుయ్యబట్టాడు. అయితే "బ్రాహ్మణులకు సకల భాగ్యాలు లీవచ్చు, గౌరవించవచ్చు కోరి వారు జ్ఞాన మొసగి గడతేర్చగలిగిన"....అని కూడా అన్నాడు. అరాధ్య బ్రాహ్మణుల కన్న అధికంగా స్మార్త బ్రాహ్మణులన వేమన విమర్శించలేదు. బ్రాహ్మణ విమర్శ కారణంగా వేమన వర్గకవి అని అనడం శుద్ధ తప్పు అని ఆయన చెప్పారు.

శ్రీ వెంకటేశ్వరరావు ఇంకా ఇలా చెప్పారు: "కుల వ్యత్యాసాల కంటేకూడా ఆర్థిక వ్యత్యాసాలు వల్లనే సమాజానికి అధికంగా హాని జరుగుతుందని వేమన గుర్తించాడు. వాటిని తగ్గించాలనీ, దారిద్ర్యం, మాత్రమే కాక సంపద కూడా మానవతకు చెరుపు చేయగలదనీ, అతను గమనించాడు. సంపదను పునర్విభజన చేయాలని ఆయన ప్రతిపాదించాడు. అందుకు పెళ్లి ఒక సాధనమని భావించి, ఉన్నవాడికీ లేనివాడికీ మధ్య వివాహం సంబంధాలు రూపొందాలని ప్రతిపాదించాడు. పరంపరాగతంగా వచ్చే ఆస్తిని అనుభవించరాదన్నాడు.వెట్టి వాకిటి విధానాన్ని రద్దు చేయాలన్నాడు. చెడి అసి ్తని అమ్ముకుంటే ఆ అమ్మకం చెల్లదన్నాడు. అతని తపనలేనివారి నిగరించి ఒకదశలో ఉగ్రవాదాన్ని ప్రబోధించిధర్మకన్నాలు చేయించాడు. మొత్తంగా ఇదే వేమన ఆర్థిక ప్రబోధం.

- వి. ఎస్. అవధాని.

## వివాహ వేదిక

వైదిక బ్రాహ్మణ యువతి, వయసు21, చదువుటెన్త్, గోత్రం'యాస్కస'పట్టభద్ర ఉద్యోగి, తొలివివాహం,కృష్ణా,గుంటూరువివాహ కావాలి. డి.దుర్గాప్రసాద్, చాట్రాయి-కృష్ణా.

* * *

బి.కాం. పాసైస్వంతముగా గుంటూరులో వ్యాపారము చేస్తూ నెలకు రు. 1200 సంపాదిస్తున్న 34 సం. హరిజన యువకునకు బ్రూవ్‌వర్‌కు అనువైన ప్రభుత్వోద్యోగము చేస్తున్న 30 సం.ల వధువు కావలెను. కుల పట్టింపు లేదు. వివరాలకు బాక్స్ నం.2711 C/oఆంధ్రపత్రిక,గాంధినగర్, విజయవాడ-3

* * *

శ్రీవత్స గోత్రము నియోగి బ్రాహ్మణులు S.S.L.C. మ్యాజిక్ డిప్లొమా గల అందమైన వధువుకు ఉద్యోగి అయిన 32—35 సం. వరుడు కావలెను.
వివరములకు : Box No. 2708
C/oఆంధ్రపత్రిక,గాంధినగర్,విజయవాడ-3

## మోక్షకాంక్షి

1. వరకట్నం : ధన దాహంతో ఎందరో వనితలను బలి తీసుకొంటున్న పిశాచము.
2. వర్ణాంతర వివాహాలు: ఈ వివాహాల వలన మానవుల మధ్య ఉన్న కులమతాలు అనే లడ్డుగోడలు తొలగిపోతాయి.
3. ప్రేమ వివాహాలు : ప్రేమికులు ఒకరినొకరు అర్థము చేసుకొని భావి జీవితమును నందన వనము చేసుకొనుటకు బాటలు వేసుకుని, వరకట్నమనే పిశాచమును పారద్రోలుతారు.
4. నేటి సినిమాలు : వాస్తవానికి దూరంగా ఉండి, వ్యాపార సరళిలో సాగుతూ, నేడు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్న వినోదము.
5. నా అభిమాన నటి : నేనే.
6. నా అభిమాన నటుడు : నా తమ్ముడు
7. దేవుడు : ఈనాటి మన దేశములో దేవుడు అనే పదాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నో అక్రమాలు, అన్యాయాలుచేస్తున్న బాబాలు పుట్టగొడుగుల వలె ఉద్భవిస్తున్నారు.
8. మన నవలలు : యౌవనతలో మనస్సును అల్లకల్లోలం చేసి, కలలలో విహరింపజేసే చెత్త పుస్తకాలు.
9. నా అభిమాన రచయిత్రి : నా అంతరాత్మ.
10. నా అభిమాన రచయిత : నేడు వూసులోకి రచనలు చేసే రచయితలు కాదు.
11. నేటి రాజకీయాలు : అధికార వ్యామోహముతో ఒకరినొకరు విమర్శించుకొనుటకే కాలం సరిపోవటం లేదు. ఇక ప్రజల కష్టసుఖములు తెలుసుకొనుటకు పాపం కాలమెక్కడిది.
12. నా అభిమాన రాజకీయనాయకురాలు : నా మనసు
13. నా అభిమాన రాజకీయనాయకుడు : అచ్చి సుగుణాలుకల్గిన నేటి సుగుణాకరరావులు (రాజకీయ నాయకులు) కారు.
14. నేటి వెలలు : సామాన్యునికిఅందుబాటులో లేక నిరీలాకాశంలో పయనించే రాకెట్ వేగమును మించి పయనించుచున్నవి.
15. నేటి విద్య : వేటి డిగ్రీలు

1. వరకట్నం : మధ్యతరగతి ఆడపిల్లల తల్లిదండ్రులకు పీడిస్తున్న పెద్ద సమస్య.
2. వర్ణాంతరవివాహాలు: వర్ణాంతర వివాహాలు మామూలుగా వివాహాలలాగ ఎలాంటి సమస్యలు లేకుండా జరగడం కష్టం. దీనిని సాధించడం ద్వారా ప్రజలలో ఐక్యతను పెంపొందించవచ్చు.
3. ప్రేమవివాహాలు : స్వయం సంపాదన ఉన్నవారి ప్రేమ సఫలం అవుతుంది.
4. నేటి సినిమాలు : కాలక్షేపం కోసమే గాని చూసి నేర్చుకోవలసింది ఏమీ లేదు.
5. నా అభిమాన నటి : సరిత
6. నా అభిమాన నటుడు : శోభన్ బాబు
7. దేవుడు : ఉన్నాడు.
8. నేటి నవలలు: చదువుతున్నంతసేపు పూలోలోకంలో పయనింపజేసి తిరిగి వాస్తవానికి దింపేస్తాయి.
9. నా అభిమాన రచయిత్రి : మాతి చందూర్
10. నా అభిమాన రచయిత : యండమూరి వీరేంద్రనాథ్
11. నేటి రాజకీయాలు :ప్రజలలో నిర్లిప్తతా భావాన్ని కల్గిస్తున్నాయి.
12. నా అభిమాన రాజకీయ నాయకురాలు : శ్రీమతి సరోజినీ నాయుడు
13. నా అభిమాన రాజకీయ నాయకుడు : మహాత్మా గాంధీ.
14. నేటి వెలలు : వ్యవసాయరంగములో ఉత్పాదకత పెంచడం ద్వారా రోజు రోజుకు పెరిగే ధరలను అదుపులో పెట్టవచ్చు.
15. నేటి విద్య : విద్యార్థులు కాలక్షేపం కోసం చదివి డిగ్రీలు సంపాదించే దిలాగ ఉంది. డిగ్రీలు చిత్తు కాగితాల్లాగా తయారవుతున్నాయి.

ఎన్. పద్మలత, ఏలూరు.

విజ్ఞానానికికాక మార్కెట్టులో అబ్బాయిల రేట్లను పెంచి, అమ్మాయిలకొమగోలు రేట్లను తగ్గించుతున్నాయి.

ఎన్.శారదకుమారి, పుల్లంపేట.

## నీ విశాల హృదయంలో నాకించు చోటు లేదంటూనా రాధా

## చిత్రఫలం

ఈ సం. 1903 జ్యేష్ఠం—6
27-5-1981 బుధవారం

* మేషం : సులభంగా జరిగిపోయే పనులకు కూడా అంతరాయం రావున్నది. బంధువులకు, మిత్రులకో, కుటుంబ సభ్యులకో, సహాయం చేయవలసి రావటం, అది శ్రమకరంగా కావటం గమనించగలరు. ఉద్యోగ లాభమున్నది.

* వృషభం : దినమంతా శ్రమకరంగా ఉంటుంది. ఏ పనిముందు చేయాలో ఏది వెనుక చేయాలో ఆలోచనలో దిగుతారు. వ్యాపారానికి అంతరాయం సంభవించే దినం.

* మిథునం : లాభదాయకమయిన దినం. చేతికి అందవలసిన పైకం అయినా మనుయానికి అందగలదని గ్రహించండి. నూతన వస్తు సేకరణకు అవకాశం గల దినం.

* కర్కాటకం : రచయితలు మాత్రమే అనుకూలత గందు.గాయకులకు, వైద్య వృత్తిలోనివారికి,ఇంజనీయరు వృత్తి,కంట్రాక్టులు చేసే వారికి అనుకూలమయిన అవకాశాలు లభించగలవు.

* సింహం : ఆరోగ్యం చెడిపోయే అవకాశమున్నది. ఉద్యోగం సుకరంగా సాగే అవకాశమున్నది. నూతనప్రయత్నాలు ఫలించే అవకాశం గల దినం. ప్రయత్నించండి.

* కన్య : దూర ప్రయాణం సాగించాలని ఉబలాటపడుతారు. అదిశుభకార్యవిషయకమైన లాభపడే దినం. వ్యవసాయంలో మార్పులు చేయటం కూడా కొందరకు అవసరమే.

* తుల : ప్రయాణం చేయగలరు. క్రయ విక్రయాలు సాగించగలరు. అధికారుల ఆదరాన్ని పొందగలరు. అనుకూల వ్యవహారాలలోమనుభవత సాధించగల దినంగా భావించండి.

* వృశ్చికం : వ్యాపారం బాగా సాగుతుంది. మాటల వ్యవహారాలలో జాగ్రత్త ఉంటుంది. పెద్దలతో పరిచయం ఉంటుంది. మీ శక్తి సామర్థ్యాలకు పరీక్షా దినం.

* ధనుస్సు : నూతన విషయాలు తెలిసికొనటం, నూతన వస్తు సేకరణకు అనుకూలత గల దినం. కాని చేతి వుండిపోయిన వస్తువులు గాని ధనంగాని అందే అవకాశం లేదు.

* మకరం : బంధువులో, మిత్రులో ఇల్లు చేరుతారు. శుభకార్య ప్రస్తావనలుంటాయి. ప్రయత్నిస్తే కొందరకు నూతన వోద్యోగాలు సంప్రాప్తించే అవకాశం గల దినం.

* కుంభం : చిత్రరంగ వ్యాపారంలో ఒడిదుడుకులుంటాయి. జాయింట్ వ్యాపారంలో అభిప్రాయ భేధాలుంటాయి. అధికారుల నుండి జరగవలసిన పనులుంటే సుకరంగా జరిగిపోతాయి.

* మీనం : ధన సేకరణకు, నూతన వస్తుసేకరణకు, నూతన విషయాలు తెలిసికొనుటకు, నూతన మిత్రులను కలిసికొనుటకు, అనువయిన దినం. క్రీడారసికులకు సదవకాశాలుంటాయి.

విద్వాన్ కోటనిత్యానంగయ్యశాస్త్రి

వేలాది కుటుంబాలు అనాదిగా వాడబడుతున్న, లవంగనూనె ప్రభావాలన్నింటినీ ప్రామిస్‌లో మళ్ళీచూసారు.

లవంగనూనెతో కూడిన సాటిలేని టూత్‌పేస్ట్ ప్రామిస్

మీరూ ఎందుకు వాడి చూడకూడదు మరి!




ప్రామిస్
దంతక్షయంనుండి రక్షణకు తోడ్పడుతుంది. నోటినితాజాగా రూపొందించి దుర్వాసనను అరికడుతుంది.

బల్సారా ఉత్పాదన

ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళు, తాజాశ్వాస– అదే మరి ప్రామిస్ వాగ్దానం.

CHAITRA-BLS-493 TEL

అధిక ప్రజాదరణ కారణంగా ఖాళి ట్యూబ్ ఆఫరును 30 జూన్ 81 వరకు పొడిగించబడినది.

# సమితి అధ్యక్ష పదవులకు అభ్యర్థుల నిర్ణయం : ఇం. కాం. కు ముఠా తగాదాలు తెస్తున్న ప్రమాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 26 :

పంచాయతీలు, సమితుల ఎన్నికలదృష్ట్యా గ్రామాల్లో, రాజకీయ చైతన్యం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. జూన్ 4వ తేదీతో పంచాయతీ సర్పంచ్‌ల ఎన్నికలు సమాప్తం అవుతాయి. అప్పుడే పంచాయతీ సమితి అధ్యక్షులు ఎవరనే వివరాలు వెలువడగా ప్రారంభమయ్యాయి. సమితిఅధ్యక్ష పదవికి పరోక్షంగా ప్రత్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. జూన్ 9వ తేదీన పంచాయతీ సమితి అధ్యక్షుల ఎన్నిక జరుగుతుంది.

ప్రత్యక్షంగా వోటర్లచే ఎన్నికయ్యే పంచాయతీ సమితి అధ్యక్షునికి విస్తృతాధికారాలు సంక్రమిస్తాయి. పంచాయతీసమితి అధ్యక్షపదవికి, రాజకీయ పార్టీ ప్రాతిపదికన ఎన్నికలు జరుపరాదని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. అయితే ఆయా సమితులలో లోపాయికారిగా, పార్టీ అభ్యర్థిని నిర్ణయించే అధికారం, ఆయా బిల్లాలకు ఇన్—చార్జీలుగా వ్యవహరిస్తున్న మంత్రులకు అప్పగించబడినట్లు చెబుతున్నారు.

ఇదివరలో ఒక జిల్లాకు ఒక మంత్రి ఇన్‌చార్జిగా వున్నారు. ఇప్పుడు ఒక జిల్లాకు ఇద్దరు మంత్రులు ఇన్ చార్జిగావున్న పరిస్థితి కూడా వుంది. అంతేగాక ఒక జిల్లాకు చెందిన వారు ముగ్గురు, నలుగురికి కూడా ప్రస్తుత మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వున్నది. అటువంటప్పుడు ఇన్‌చార్జి మంత్రులు సమితి అధ్యక్షపదవికి అభ్యర్థుల ఎంపికలో జిల్లా సమన్వయం ఎదుర్కోవలసి వుంటుంది.

సమితి అధ్యక్ష పదవికి అభ్యర్థులను ఎంపిక చేయడంలో స్థానిక శాసనసభ్యులు అధిప్రాయానికి ప్రాముఖ్యత యివ్వవలసిందిగా కాంగ్రెస్ (ఐ) పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇన్‌ఛార్జిమంత్రులకు యిచ్చిన సూత్రదర్శక తమాత్రాల్లో సూచించినట్లు తెలుస్తున్నది. పంచాయతీసమితి అధ్యక్షుల పరోక్ష ఎన్నిక లెజిస్లేటర్లకు రుచించడం లేదని చాలమంది అంటున్నారు. సమితుల్లో తమ ప్రాబల్యం, ప్రాధాన్యత పోతుందనే భీతితో లెజిస్లేటర్లు వున్నారు. అందువల్ల భవిష్యత్తులో జరిగే శాసనసభ ఎన్నికల్లో సమితుల అధ్యక్షులు తమపై పెత్తనం చేస్తారనేభీతి కొందరు లెజిస్లేటర్లలో లేకపోలేదు.

ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గం రెండు సమితి ప్రాంతాలు కొన్నిచోట్ల వుండగా, మరికొన్ని శాసనసభ నియోజకవర్గాలు, నాలుగు సమితి ప్రాంతాలలో వుంటున్నాయి. ఇప్పుడు సమితిఅధ్యక్షులుగా ఎన్నికయ్యే వారు సమీకరించని పక్షంలో భవిష్యత్తులో శాసనసభకు పార్టీ అభ్యర్థులుగా ఎంపికయ్యే వారు తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవలసి వుంటుంది. ఇటువంటి దశలో సమితి అధ్యక్ష పదవులకు అభ్యర్థులను ఎంపిక చేయడం, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు, స్థానిక శాసనసభ్యులకు తలెత్తిన పని కాదని అంటున్నారు. అంతేగాక, కాంగ్రెస్ (ఐ) పార్టీలో ప్రతిజిల్లాలోను రెండుకుమించి, ముఠాలు వర్గాలు పని చేస్తున్నాయి. ఈ పరిస్థితిని వోటర్లు ఎవరూ పట్టించుకోవడం లేదు. ధైర్యంగా, సాహసంగా, పంచాయితీరాజ సంస్థల ఎన్నికలను నిర్వహిస్తున్న ముఖ్య మంత్రి శ్రీ టి. అంజయ్య అన్నివర్గాల అభిమానానికి, అభినందనలకు పాత్రుడయ్యారనడంలో అతిశయోక్తి లేదు.

కాంగ్రెస్ (ఐ) పార్టీముఠాతగాదాలకీయాలు, మూలంగా, రాజకీయ చైతన్యంగల కొన్ని జిల్లాల్లో, పాలకపక్షం అంతరంగిక ప్రాతాప్రాధ్యాలంతో కొందరు ఇండిపెండెంట్లు, ప్రతిపక్ష పార్టీల వారు సమితి అధ్యక్ష పదవికి ఎన్నికయ్యే అవకాశాలు బాగా పనిస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ఐ పార్టీ నాయకత్వం మాత్రం గెలిచిన అభ్యర్థులను తమ పార్టీగా పరిగణించాలనే ధోరణిలో వున్నట్లు కనిపిస్తోంది.

## పోలండ్‌లో ఇద్దరు మాజీ మంత్రుల ఆత్మ హత్య

వార్సా మే 26 :

పోలండ్‌లోని ఇద్దరు మాజీమంత్రులు ఆత్మహత్య చేసుకున్నారని అధికారవార్తా సంస్థ పి. ఎ. పి. ప్రకటించింది. వీరు మాజీ విదేశీ వ్యాపారమంత్రి శ్రీ జెర్జీ ఆల్యాన్స్కీ, భవనాలశాఖ మాజీమంత్రి శ్రీ ఎడ్వర్డ్ బార్‌సెక్.

శ్రీ ఆల్యాన్స్కీ వయస్సు 60 సంవత్సరాలు. పోలండ్‌లో ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి ఆయన మంత్రితశాఖ బాధ్యత కొంతవరకు ఉన్నట్లు ఆయనపై బహిరంగంగా విమర్శలు వచ్చాయి.

శ్రీ బార్‌సెక్ భవనాల శాఖమంత్రిగా ఏడాది కన్నా తక్కువ కాలమే పనిచేశారు. ఆ కొద్ది కాలంలోనూ ఆయన తీవ్రమైన విమర్శలకు గురి అవుతూ వచ్చారు. ఆయన వయస్సు 53 సంవత్సరాలు. అంతకుముందు ఆయన పోలండ్‌లో ఒక ప్రధాన నగరమైన క్రాకోకు మేయర్‌గా పనిచేశారు.

వీరిరువురి ఆత్మహత్యలకు దారితీసిన పరిస్థితులను గురించి వార్సా రాష్ట్రప్రసిద్ధ క్యూటర్ కార్యాలయం దర్యాప్తు సాగిస్తున్నట్లు పి. ఎ. పి. తెల్పింది.

బీజింగ్, మే 25:

చైనా ఉపప్రధాని విదేశాంగమంత్రి శ్రీ హువాంగ్ హువాకు జబ్బు చేసింది. ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. అయితే ఆయనకు వచ్చిన జబ్బే మిటో వివరాలు తెలియలేదు.

ఆంధ్రసోదరీ సోదరీమణులకు!

మీరందరూ క్షేమంగున్నారనిఆశిస్తాను. అస్పృశ్యతకంటుముందు, గత 5 ఏండ్లనుండి మిమ్మల్ని కలుసుకోలేకుండుకు మనస్సుకు మించారి. విదేశాలలో భారత కళ మరియు మ్యూజిక్ గురించే ప్రదర్శనలిస్తూవుండటం వలన రీతికవుండలేదు. అందుచేత మీ ఉత్తరాలకు జవాబు ఇవ్వలేకపోయాను. జపాన్‌లో 8 పర్యాయములు ప్రదర్శనలిచ్చాను. మరియు తూర్పులఫ్రికా, కువైట్, మిడిల్ ఈస్ట్, మాలిషస్, ఫిజిదీవులు, న్యూజిలాండ్, ఇండోనేషియా, మలేసియా, హాంగ్‌కాంగ్, సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడా మరియు అమెరికాలలో ప్రదర్శనలలో నిమగ్నమై వున్నాను. మొత్తంపైగా 10,000 రాత్రులు ప్రదర్శనలిచ్చాను. మీ ఆప్యాయత, సహకారం మరియు ప్రోత్సాహం కారణంగానే ఇదంతా సాధింపగలిగాను.

మీ వినోదంకోసం అనేక ఆభరణ మ్యూజాల బయలుదేరుకుంటూ, ఒకక్రొత్త దుస్తులు కుట్టుకొన్నాను. స్టేజిపై మీకళ్ల ముందుకు వస్తాను మ్యూజాల్ పౌకనడుస్తూంది. ఈ పౌకలో చిల్కలుంకమరియు లోదార్ట్ డకోలో నవో ప్రపంచ ప్రఖ్యాత మ్యాన్‌లాండ్ గర్ల్ వుంటుంది. ఫ్లోరిస్ లుమ్‌మాన్‌స్టర్‌లో పోరాడుతూ స్టేజిపై ఒక గొప్ప దురదృష్టమే ప్రదర్శనలో చాలా శోభాయమానంగాను, లక్ష్యప్రదమైనదిగా చేస్తూ మీకు అత్యంత మోదాన్ని చేకూరుస్తుంది. ఇది కొత్త ప్రదర్శన. 50 మంది స్టేజి సరికరములు. 50 మంది స్త్రీ, పురుష కళాకారులు, 400 డాన్సింగ్ కాస్ట్యూమ్స్, అత్యంతదివ్యాన్ని చేయాలే అత్యాకర్షణగల్గి వుంటుంది.

*1981 జూన్ 6,* ఆదివారంనాడు మేము మీనుండుకు వస్తున్నాము. రేపు, నారాయణవారు **గాంధీభవన్ థియేటర్** స్థానికవారుగా కొన్ని రోజుల పాటు ప్రదర్శన ఇస్తాము.

వందనములు,

సర్వదా మీవాడు,

**కె. లాల్**

# చవాన్‌కు జారీ చేసిన సంజాయిషీ నోటీసు ఉపసంహరణకు ఎం.పి.సి.సి. (అ) డిమాండ్

పూనే, మే 26

కాంగ్రెస్ ఇం కాంగ్రెసు (అ) పక్షానికి అనుకూలంగా అభిప్రాయాలు వ్యక్తం చేసినందుకు శ్రీ వై. బి. చవాన్‌కు జారీ చేసిన సంజాయిషీ నోటీసును వెంటనే ఉపసంహరించవలసిందిగా పి.సి.సి. (అ) కోరింది. జినీవాలో ఉన్న ప్రతిపక్ష నాయకుడు శరద్ పవార్ సంపూర్ణ మద్దతుతో పి. సి. సి. ఒక ప్రకటన విడుదల చేసింది. అంతకుముందు కార్యవర్గ సభ్యులు శ్రీ చవాన్‌తో సంప్రతించారు.

ఆ ప్రకటనను పి. సి. సి. తాత్కాలిక అధ్యక్షులు శ్రీ విఠాల్‌రావ్ పాటిల్ చదివారు. అందులో శ్రీ చవాన్ పార్టీ క్రమశిక్షణ భంగపరచ లేదని, కనుక శ్రీ చవాన్‌కు (శ్రీ చవాన్‌కు) వ్యతిరేకంగా సాగిస్తున్న చర్య పి. సి. సి. కి ఆమోదయోగ్యం కాదని పేర్కొనబడింది.

శ్రీ చవాన్ వైఖరికి అనుకూలంగానే ఈ ప్రకటన వున్నది. శ్రీ విఠాల్‌రావ్ పాటిల్ టెలిఫోన్ ద్వారా జినీవాలో వున్న శ్రీ శరద్‌పవార్‌తో మాట్లాడారు. ఆ పిదపనే ప్రకటన విలేకరులకు విడుదల చేశారు. ఇంకా శ్రీయుతులు రామానాథ పాండే, సురేశ్ కల్మాడి, గోవిందరావ్ అడిక్, దాదారావ్ మావ్వి, ఫకీర్ బఖాన్ వాలా, దత్తామామా, అరుణ్ మెహతా రాజీనామాలు సంతకాలు చేశారు.

కొందరు కాంగ్రెసు (అ) నాయకులు శ్రీ చవాన్‌కు వ్యతిరేకంగా సాగిస్తున్న ప్రచారం పట్ల ఈ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేయబడింది. చవాన్‌ను అవమానించడను ఈ ప్రచారంలో గల ఉద్దేశమని స్పష్టం చేయబడింది. చవాన్ ప్రస్తావించిన అంశం పార్టీ క్రమశిక్షణకు భంగకరం కాకపోవు, అసలు ఒక ప్రముఖ మయిన రాజకీయ సమస్యను చర్చించాలని సూచిస్తుందని పి. సి. సి. వివరించింది. ప్రాముఖ్యం గల అంశాన్ని చర్చించే బదులు దానికి వీలో స్వార్థ ప్రయోజనాలు అంటగట్టడం చూడగా కేవలం చవాన్‌కు వ్యతిరేకంగా ఉద్దేశించబడినట్లు విశదమవుతుందని తెలుపబడింది.

## మణిపూర్ సి.ఎల్.పి.ఐ నాయకుడు శ్రీరిషాంగ్

ఇంఫాల్, మే 26 :

శ్రీరిషాంగ్ కిషింగ్ మణిపూర్ ఇం.కాం. శాసనసభా పక్షం నాయకుడిగా విషయం మంగళవారం ధృవపడింది. ఈ ఉదయం లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఇక్కడ జరిగింది.

లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ వాంగోసింగ్ ఈ సంగతి ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు. 60 మంది సభ్యులు గల శాసనసభలో ఇం. కాం. బలం 35 కు పెరిగినట్లు అందులో పేర్కొన్నారు.

## కోడికొరకు ప్రాణాలు

ఖురజా, మే 26:

కోడిపుంజు విషయంలో తగాదాపడి ఒకవ్యక్తి తన ప్రాణాలు కోల్పోయాడు. ఖుర్జా ప్రాంతంలోని కురలాగ్రామంలో ఒక కోడిని చంపారన్న విషయంపై రెండు వర్గాల ఘర్షణజరిగి ఒక వ్యక్తి చనిపోయాడు. ఐదుమంది గాయపడ్డారు. గాయపడిన వారిలో నలుగురు స్త్రీలు కూడా వున్నారు.

స్థానికుడు ఆయూబ్ కోడిపుంజుపై సబీద్ ఇంట్లోకి వెళుగా సబీద్‌దానిని చంపేశాడు. దీని పర్యవసానంగా ఇద్దరి మధ్య వాగ్వివాదం పెరిగి సయంత్రం వరకు తుపాకులతో రంగంలోకి దిగుట వలన ఆయూబ్ మరణించాడు. గాయపడిన 5గురిని ఖురజా ఆస్పత్రిలో చేర్చారు. [హి.స.]

## హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, మే 26:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈవిధంగా ఉన్నాయి —

| | | |
|---|---|---|
| లియ్యం | | |
| సాంబారు | పాతవి | రు. 300.00 |
| | కొత్తవి | రు. 225.00 |
| జొన్నలు— | | |
| పచ్చివి | | రు. 151.00 |
| తెల్లని | | రు 210.00 |
| మొక్కజొన్నలు | | రు 143.00 |
| రాగులు | | రు 136.00 |
| గోధుమలు | | |
| బన్సీ | | రు. 230.00 |
| పర్వత | | రు 208.00 |
| ఉలవలు | | రు. 185.00 |
| అముదాలు | | రు. 285.00 |
| నువ్వు (మేలురకం) | | రు. 700.00 |
| నువ్వుకొమ్ములు | | |
| పొడుగు రకం | | రు. 190.00 |
| పొట్టిరకం | | రు. 285.00 |
| ఉల్లిపాయలు | | రు. 55.00 |
| పసుపులు | | రు. 600.00 |
| వంటనూనె | | రు. 550.00 |
| బెల్లం : | | |
| అనకాపల్లి | రకం | రు. 445.00 |
| కూరగాయలు 10కిలోల వెల | | |
| హిస్సాం గంజి కి | | |
| బంగాళదుంపలు | | రు. 16.00 |
| టామాటాలు | | రు. 35.00 |
| బెండకాయలు | | రు. 16.00 |
| వంకాయలు | | రు. 10.00 |
| పచ్చిమిర్చి | | రు. 25.00 |
| పప్పుదినుసులు:— | | |
| అలసందలు | | రు. 17.00 |
| ఉసిరిపప్పు | | రు. 32.50 |
| బెండకాయలు | | రు. 15.50 |
| వంకాయలు | | రు. 11.00 |
| పచ్చిమిర్చి | | రు. 21.00 |
| వళ్లమార్కెట్‌లో ధరలు: | | |
| పచ్చఅరటి గెల | | రు. 22.00 |
| నూనెపిడివళ్ళు నూనెకిమిషన్ | | రు. 40.00 |
| రసాలు | | రు. 100.00 |
| ఆపిల్ రాయల్ డెలిషియస్ | | రు. 160.00 |
| మహారాజకం | | రు. 100.00 |
| ద్రాక్ష కి.జి. అనాబ్ షాహి | | రు. 8.00 |
| మోసంబి 100 కి | | రు. 36.00 |

# ఐ. టి. ఐ. లో ప్రవేశార్హత 10 వ తరగతికి పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 26:

ఐ. టి. ఐ. లలో ప్రవేశార్హతను పదవ తరగతి ఫెయిల్ లేదా ఫెయిల్ గావచ్చే విద్యాసంవత్సరం నుండి నిర్ణయించినట్లు రాష్ట్ర యువజన సర్వీసులు, ఉపాధి కల్పన శాఖల మంత్రి శ్రీ పి. జనార్దన రెడ్డి చెప్పారు.

ఇంతవరకు ఐ. టి. ఐ. లలో ప్రవేశాలకు తరగతి ప్యాసైన వారికి అర్హత లేదు.

రాష్ట్రంలో కొత్తగా తిరుపతి, నరసరావుపేట (హైదరాబాదు)లలో రెండు ఐ. టి. ఐ. లను (పారిశ్రామిక శిక్షణా సంస్థలు) వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రారంభించనున్నట్లు మంత్రి మంగళవారం సచివాలయంలో ఎత్తిపట్టి ప్రతినిధులకు చెప్పారు. ఈ కొత్త ఐ. టి. ఐ. లలో అన్ని వృత్తి కోర్సులను ప్రారంభించాలని కొంటున్నామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 40 ప్రభుత్వ ఐ. టి. ఐ. లు, 90 ప్రైవేటు ఐ. టి. ఐ. లు ఉన్నాయి. ప్రైవేటు సంస్థలలో సుమారు 20 సంస్థలను మాత్రమే కేంద్రప్రభుత్వం గుర్తించింది. మిగతా వాటికి గుర్తింపు అభించాలని ఉంది. ప్రభుత్వ ఐ. టి. ఐ లలో 12 వేల మందికి శిక్షణ పొందే అవకాశం ఉంది.

ఐ. టి. ఐ. వారి సహకారంతో గ్రామీణ యువజనులకు యువజన సర్వీసులు, ఉపాధి కల్పన శాఖల మంత్రి శ్రీ పి. జనార్దన రెడ్డి చెప్పారు.

ఇంతవరకు ఐ. టి. ఐ. లలో ప్రవేశాలకు తరగతి ప్యాసైన వారికి అభిలషణీయమైనదిగా ఉండేది. అయితే ఆయా పరిశ్రమలలో ఉద్యోగాలకు ఎస్. ఎస్. సి. లేదా ఇంటర్ అర్హత కలిగిన వారు కావలసి వస్తుంది. అందువల్ల ఐ. టి. ఐ. లలో ప్రవేశాలకు ఎస్. ఎస్. సి. అర్హత కలిగిన వారు మాత్రమే అర్హులవుతారు. ఇప్పటికే ఐ. టి. ఐ. లలో ప్రవేశాలకు ఎస్. ఎస్. సి. అర్హత కలిగిన వారు ఎక్కువ మంది వస్తున్నారు. ఈ పరిస్థితి ఇకముందు కూడా కొనసాగుతుంది.

లైట్ రూఫ్! లైట్ రూఫ్!

ప్లాస్టిక్ కార్రుగేటెడ్ & ఫైబర్ గ్లాస్ రూఫింగ్ షీట్స్



జనతా, పాపులర్, డీలక్స్ మరియు సూపర్ డీలక్స్ రకములలో లభించును.

"గుల్‌ఫ్రెడ్" (GULFRED) షీట్లను ప్రవేశపెట్టుటకు సగర్వంగా ప్రకటిస్తున్నారు.

తయారుదార్లు— లైట్ రూఫింగ్స్ లిమిటెడ్

226, అయ్యా నెట్టుగం శాలై, గోపాలపురం, మద్రాసు—600086.

ఫోన్: 810725/6/7.

తెలంగాణా ప్రాంతంలో సోల్ డిస్ట్రిబ్యూటర్స్: మెస్సర్స్ లైట్ రూఫ్ సెంటర్

5—5—695, గోషా మహల్, హైదరాబాద్. ఫోన్: ఏ.సి. 45320.

డీలర్లు— హైదరాబాద్: శ్రీ రామా టింబర్‌డిపో, సౌత్ ఇండియా ట్రేడర్స్, శంకర్ హార్డ్‌వేర్స్, ఎటేల్ అండ్ కంపెనీ, ఎల్. ఎటేల్ అండ్ కో. పి. గోపాల కృష్ణ అండ్ కో.; విజయవాడ: వోస్ ట్రేడింగ్ కో, గనేష్ ట్రేడర్స్, అదిలాబాద్: ఎల్లబిందర్ & ఎల్లయ్యసెట్; నిర్మల్: శ్రీనివాసహార్డ్‌వేర్స్; కరీంనగర్: లోటా నారాయణ అండ్ కో, ఉమా ట్రేడింగ్ కార్పొరేషన్, శ్రీ వేంకటేశ్వరా టింబర్ & హార్డ్‌వేర్స్, శ్రీ శ్రీనివాస టింబర్ & స్టీల్ సిండికేట్, శ్రీనివాస ఫ్యాక్టరీ & ఎక్స్‌టెంట్ హోల్, పెద్దపల్లి, అమరి రాజేశం, గంగయ్యశ్రీశం అండ్ సన్స్, గోదావరిఖని: బిషన్‌దాస్ అగర్వాల్, మదన్‌లాల్ రతిఅండ్ కో., మంచిర్యాల: లక్ష్మీచంద్ రామ్‌పాల్, రేవ్వా; మందమర్రి: గడ్డం రాజన్న; బెల్లంపల్లి: రూప్‌చంద్ సోంప్రకాష్ అగర్వాల్; సిర్పూర్ కాగజ్‌నగర్: మహేశ్ ట్రేడర్స్, వరంగల్: చిలి పూరి యాదగిరి అండ్ కో, బండారి వేంకటేశ్వర్లు అండ్ కో. ఖమ్మం: దారా వామదేవమూర్తి, తవిడిసెట్టి సాంబయ్య అండ్ సన్స్, మిర్యాలగూడ: కురువెళ్ల వెంకటేశ్వరరావు, జగ్గయ్యపేట: దారం రవీందర్ అండ్ బ్రదర్స్.

ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు డీలర్లు కావలెను



తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమి.,

42, తమ్ముస్వామి రోడ్, కీల్పాక్, మద్రాసు—600 010

టెండరు ప్రకటన

తమిళనాడులోని టి ఎన్ సి ఎస్ సి (తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్) గిడ్డంగుల వద్దకు తగినంత పరిమాణములో ఉప్పుడు బియ్యంను మరియు కొద్ది పరిమాణములో సాధారణ / మేలి రకం నాణ్యత గల పచ్చి బియ్యమును సరఫరా చేసి డెలివరీ యిచ్చుటకు రైస్ మిల్లర్లు / హోల్‌సేల్ డీలర్లనుంచి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

సరఫరా నిబంధనలు

1. సరఫరా చేయవలసిన బియ్యం భారతప్రభుత్వ ఎఫ్. పి. క్యు. (FAQ) ప్రమాణములకు తగినట్లు ఉండవలెను. టెండరు అంగీకరించిన 60రోజులలోగా బియ్యం డెలివరీ ఇవ్వవలెను. టెండరు అంగీకరించిన 15 రోజులలోగా డెలివరీ ఇవ్వడం ప్రారంభించి, ప్రతి పక్షం రోజులకు తాము డెలివరీ ఇవ్వగల పరిమాణమును తెలియజేయవలెను.
2. స్టాకులను తమిళనాడులోని అన్ని జిల్లాల టి ఎస్ సి ఎస్ సి వారి వివిధ గిడ్డంగుల వద్దకు డెలివరీ యిచ్చుటకు ఏర్పాటు చేయవలెను.
3. రేట్లను అన్ని పన్నులు, ఆన్నిరకముల లేవీలు మరియు కొత్త గోనె సంచులు; లేదా ఒకసారి వుపయోగించిన మంచి స్థితిలో గల సంచుల ధరలను, తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ గిడ్డంగులకు సరుకు డెలివరీ ఇచ్చుటకు అయ్యే ఇతర ఖర్చులను కూడా కలుపుకొని మెట్రిక్ టన్నుకు 1కి (నికరంగ) రేటు తెలియపర్చవలెను.
4. బియ్యమును తగిన ప్రమాణములు గల సంచులలో సరఫరా చేస్తూ వాటి బరువును కూడా టెండరులో పేర్కొనవలెను.
5. టెండర్లు చేర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు, తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి పేర్న ధరావతు నిమిత్తం ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకుపై రు. 1,00,000 (ఒక లక్ష రూపాయలు మాత్రం) ధరావతుకు డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. విజయము లభించిన టెండరర్లు వారి ఆఫర్లు ఆమోదించిన 3 రోజులలోగా, వారు అంగీకరించిన సప్లయి విలువలో 1 శాతంను సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించవలెను. టెండరులో చెల్లించిన ధరావతును విజయం లభించిన టెండరరు చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిటుకు జమ చేసుకోవడమైను.
6. (ఎ) టెండరు నిబంధనలకు లోబడి బియ్యం సరఫరా చేయునపుడు లేదా తన ఆఫరును వదులుకున్నప్పుడు లేదా సవరించినప్పుడు లేదా టెండరరు కంట్రాక్టు షరతులను ఏ విధంగా ఉల్లంఘించినా వారు చెల్లించిన ధరావతు మరియు సెక్యూరిటీ డిపాజిటును భుక్తపర్చుకోబడుతుంది.
బి) షరతులతో కూడిన టెండర్లు మరియు ధరావతు జతపరచని టెండర్లు నిరాకరించబడును.
7. సరఫరా చేసిన బియ్యం యొక్క నాణ్యతను కార్పొరేషన్ ఆఫీసర్లు తమ గిడ్డంగుల వద్ద డెలివరి సమయంలో పరీక్షించవచ్చును. ఒకవేళ సరఫరా చేసిన బియ్యం నాణ్యత భారతప్రభుత్వపు సాధారణ ప్రమాణములకు అనుగుణంగా లేనపుడు అట్టి సరుకును నిరాకరించుటకు మరియు లేదా జి. ఓ. ఐ నిబంధనల మేరకు క్వాలిటీ కట్స్ విధించుటకు కార్పొరేషన్ హక్కు కలిగి ఉంటుంది.
8. తమిళనాడు రాష్ట్రంలోని గిడ్డంగుల వద్దకు బియ్యం స్టాకులు డెలివరి ఇచ్చిన దరిమిలా, కార్పొరేషన్ యొక్క అయా ప్రాంతీయ మేనేజర్ చేతికి బదిలీ చెల్లించబడుతుంది.
9. బియ్యం సమూనాలతో పాటు సీల్డు టెండర్లను మేనేజింగ్ డైరెక్టరు, తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి 1—6—81 సా. 3 గంటలలోగా అందునట్లు పంపవలెను. టెండర్లను చేర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు వారిచే లేదా వారిచే అధికారము లభించిన అధికారిచే 1—6—81 సా. 4 గంటలకు హాజరయిన టెండరర్లు లేదా వారిచే గుర్తించబడిన ప్రతినిధుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరుతోపాటు ఒక్కొక్క కిలోగ్రాము వంతున తాము సరఫరా చేసే బియ్యం సమానాను జతపరచవలెను.
10. ఆఫర్లను 11—6—81 తేది వరకు ఆమోదము కొరకు అమలులో ఉంచబడును. ఆ సమయము వరకు టెండరర్లు తమ ఆఫర్లను విరమించుకొనుటకుగాని, మార్పు చేయుటకు గాని టెండరర్లకు హక్కు ఉండదు.
11. విజయము లభించిన టెండరరు ఆమోదమయిన విధంగా తగు విధమైన స్టాంపు కాగితముపై నిర్ణీత ఫారములో అగ్రిమెంటును టెండరు అంగీకరించిన ఒక వారం రోజులలోగా వ్రాసి ఇవ్వవలెను. లేనిచో ధరావతు / సెక్యూరిటీ డిపాజిట్లు భుక్తపరచుకొనబడి కార్పొరేషన్ చేర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు వారి నిర్ణయముసారము, విజయము లభించిన టెండరరుయొక్క వ్యయ ప్రయాసలపై కంట్రాక్టును మరియొకరికి ఇవ్వబడును.
12. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను అంగీకరించు లేదా నిరాకరించు హక్కు కార్పొరేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరువారు కలిగి ఉన్నారు.
13. తమిళనాడు జూరిస్‌డిక్షన్‌కు లోబడి కాంట్రాక్టు ఉండవలెను.

ఛేర్‌మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S Radha Krishna, Phones: 36992, 35867.

అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి షెడ్యూలు తరగతుల మహిళా విద్యార్థినికి కుట్టు మిషన్ అందజేస్తున్న దృశ్యం.

# మైకాను ఉక్కుగా మార్చే ప్రక్రియ

హైదరాబాదు, మే 26:

కొన్ని మూలికల సాయంతో మైకాను సూపర్ స్టీల్ (మేలైన ఉక్కు)గా మార్చవచ్చునని ఇక్కడి ఒక ఆయుర్వేద వైద్యులు చెప్పారు. అందులో విజయం సాధించామని ఆయన చెప్పారు.

16 సంవత్సరాలు పరిశోధనలు చేసి మైకా తుక్కును సూపర్‌స్టీల్‌గా మార్చగలిగామని డా. డి. లక్ష్మీనారాయణ ముదిరాజ్ సోమవారంనాడు చెప్పారు. 16వేల్ల క్రితం ప్రాచీన ఆయుర్వేద సాహిత్యం అధ్యయనం చేస్తూ ఉండగా తమకు ఈ ఆలోచన వచ్చిందన్నారు. మరికొంత అధ్యయనం చేసి పరిశోధన ప్రారంభించారుట. అందుకు అవసరమైన మౌలిక సంవత్సరం పడుగునా కావలసినంత దొరుకుతుందట.

అంతేకాదు మైకానుంచి యురేనియం కూడా సాధించవచ్చునంటారు డా. ఎరి రాజు.

1980 మొగయు నుండనగా తమ ప్రయోగాలు సఫలమైనాయని, అప్పటి నుంచి తాము కనిపెట్టిన ఈ ప్రక్రియకు పేటెంటు సాధించాలని కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, కేంద్ర ప్రభుత్వ లేబరెటరీలను కూడా చూపారట ఆయన. అయినా ఆయనకు ప్రోత్సాహం లభించలేదన్నారు. ఒకరేమో కొంత డబ్బు ఇస్తాను ఆ ప్రక్రియను తమకు అమ్మమన్నారుట. మంగళకరమా—ఎందుకండి ప్రయివేటు రంగంలో డబ్బు చేసుకోవ అని సలహా ఇచ్చారుట. అయితే రక్షణశాఖకు చెందిన సెంట్రల్ ఫిజిక్స్ లేబరెటరీ శాస్త్రజ్ఞులు మాత్రం భారత జాతీయపరిశోధన అభివృద్ధి సంస్థకు రాసి చూడమని చెప్పారుట.

అక్కడికి రాయగా వాళ్లు ఈ విధానాన్ని కలకత్తాలోని గాజు, సిరామిక్స్ పరిశోధనా సంస్థకు పరిశీలించమని కోరారట వాళ్లేమో డా. ముదిరాజుగారు అనుసరించిన సమూనాలన్నీ, శాంపుల్ సేకరించి, ఆయన పంపిన ఆ సమూనా (శాంపిల్)లో 86 శాతం ఇనుము ఉందని తెలిపారట. అయితే వారిదో చిక్కు. ముఖ్య వేధించసాగింది. మైకా అంటే "బయో మెటల్" గిదా, దానినుంచి 6 నుంచి 10 శాతానికి మించి లోహభస్మం తయారుకాదే అని వారు సందేహం.

అయితే కలకత్తాలోనిలా సంస్థ డా.ముదిరాజు పంపిన సమూనా ఉక్కు అసాధారణమైన గట్టితనం కలదిగా గుర్తించింది—ఆ గట్టితనాన్ని రాక్‌వెల్ స్కేలుమీద సమూనారు 77 శాతం చూపించింది. కటింగ్ టూల్స్ (కోత పరికరాల) ఆ గట్టితనం చాలా. గట్టితనంలో అది టంగ్‌స్టన్ అయిరన్‌కు సాటి అన్నారు. వారు అయితే ఆయుర్వేద పద్ధతితో బోలెడు ఖర్చుతో తీరా ఆ ఉక్కు తయారయితే గిట్టుబాటుకాదేమోనని వారు భావించారుట.

అయితే ఇప్పుడు చాలా చౌకధరకు ఎలా పెంచి చేస్తున్న మైకానుంచి మనమే ఉక్కు తయారు చేయడం మరింత లాభదాయకం అంటారు డా. ముదిరాజు. తమంతట తాము చేతితో ఆడించే యంత్రం ద్వారా 30నుంచి 50 శాతం ఉక్కు తయారు చేయగలిగామని అదే విద్యుత్ పర్నెస్‌ను ఉపయోగించి పెద్ద ఎత్తున ఉత్పత్తి ప్రారంభిస్తే ఎక్కువ శాతం ఉక్కును రాబట్టడమే గాక, దాని నాణ్యత కూడా ఇంకా బాగుండొచ్చని, అలా చేస్తే ఉత్పత్తి ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన నమ్మిస్తున్నారు.

పైపుడ్ స్టీలుకన్నా మైకానుంచి తయారు చేసే ఉక్కు మరింత గట్టిగా ఉంటుంది. గనుక హైస్పీడ్ స్టీలు, హైకార్బన్, హైక్రోమియం కార్బులుండ్‌లన్నవే దానినివాడుచున్నారు. ఆయనకుకూరికల్లా తను కనిపెట్టిన ఈ ప్రక్రియవల్ల జాతి ప్రయోజనం పొందాలనేదే సంకల్పం. ముదిరాజు. తాము కనుగొన్న ఈ ప్రక్రియకు జాతీయ అవార్డు సాధించాలనే కోరిక కూడా ఆయనకు లేకపోలేదు. అందుకోసం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకోడానికి ఆయన యత్నిస్తున్నారు.

ఇంతవరకు తాము జరిపిన ప్రయోగాలలో మైకానుంచి 0.017 శాతం యురేనియంను సాధించామన్నారని తేలిందన్నారు.

## సాల్వడార్‌లో ఎన్నికలు జరుగవు

శాన్‌జోస్, మే 26:

సాల్వడార్ కేంద్ర ఎన్నికల సంఘం అధ్యక్షులు శ్రీ జార్జిబస్టమంట్ ఒక ప్రకటనలో సైనిక శాసనం అమలులో వున్నంతకాలం ఎన్నికలు జరుగబోవని తెలిపారు. దేశంయుద్ధ ప్రమాదానికి దూరంగా ఉంటుండగా, ప్రదర్శనలు నిషేధించబడిన సమయంలో ఎన్నికల ప్రచారం ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు.

సెంట్రల్ అమెరికన్ రేడియో కేంద్రాలన్నీ శ్రీ బస్టమంట్ ప్రకటన ప్రసారం చేశాయి. ఎన్నికల సన్నాహాలలో పాల్గొనవలసిందిగా ప్రభుత్వం ఇచ్చిన ఆహ్వానాన్ని న్యాయవాద సంఘం తిరస్కరించింది.

## ఆర్డినెన్సు డిపోలో దొంగతనాలు

జబల్‌పూర్, మే 26:

సెంట్రల్ ఆర్డినెన్స్ డిపో నుంచి అక్కడ ఉద్యోగులే దొంగతనాలు చేస్తున్నారని పోలీసులు కనుగొన్నారు.

ఈ డిపో నుంచి విలువైన లోహాలను వారు దొంగిలించి బయట వర్తకులకు అమ్మేశారట. ఈ విషయం అధికారికంగా వెల్లడించబడింది. విమాన విధ్వంసక తుపాకులలోనూ వాడేసీసపుఇటువలం మూడింటిని ఆదివారంనాడు బయటికి రహస్యంగా చేర నేస్తుండగా ఇద్దరు దొంగలను పట్టుకున్నట్లు రాణుపూర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తెలియచేశారు.

ఈ సంబంధంగా 5గురు ఉద్యోగులను, దొంగ సొమ్ము తీసుకున్న ఇద్దరు వర్తకులను పోలీసులు నిర్బంధించి ప్రశ్నిస్తున్నారని చెప్పారు.

ఆ వర్తకుల నుంచి పెద్దసంఖ్యలో సీసపు ఇటుకలు, పరిందపాటి ఇత్తడి రేకులు రాగి తీగ చుట్టలను పోలీసులు పట్టుకున్నారు.

## విశ్వదాత 115వ జయంతి ఉత్సవాలు

విజయవాడ, మే 26:

స్వజాతి సమగ్ర వికాసానికి, స్వీయ సంస్కృతి సాహిత్యాల సమున్నత సముద్ధరణనే నిజమైన రాచబాటగా ఎంచి, ఆ రెండు రంగాల సముజ్జ్వల భవితవ్యానికై, తద్వారా జాతీయ సర్వతోముఖ వికాసానికై శాశ్వత వ్యవస్థలను రూపొందించి, జాతీయ శ్రేయఃపేయ సాధక శిఖామణి, తెలుగుజాతితేజో రాసిని వేలాదిగు చెరగులదుర్లి దీప్త్యంగా విస్తరింపచేసిన మహోత్సాహపూర్ణ సాధక చింతామణి, దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు అని ఇక్కడ వారం రోజులపాటు వికాస భారతి తెలుగు పబ్లిక్ స్కూలులో దేశోద్ధారక అధ్యయన మండలి ఆధ్వర్యాన జరిగిన విశ్వదాత 115వ జయంత్యుత్సవాల ముగింపు సభలో ప్రసంగించిన వక్తలు నివాళులుఅర్పించారు.

తొలిరోజున సభకు స్కూలు పంచాలికుడు శ్రీ పి. వి. రామశర్మ అధ్యక్షత వహించారు. తరువాతరోజు పంతులుగారి సేవా కార్యక్రమాలపై ప్రసంగాలు జరిగాయి.

కుమారి ముళ్లపూడి కనకతుర్గ భవాని, శ్రీమతి కూచిరాజు జ్ఞానప్రసూనాంబ, శ్రీమతి పి.శివకామసుందరి, కుమారి ఎం. మీనాకుమారి శ్రీ పి. బాలవెంకటేశ్వర్లు వివిధ అంశాలపై ప్రసంగించారు.

ముగింపు సభకు శ్రీ అర్. శ్రీధరరావు, అధ్యక్షత వహించారు. శ్రీ పి. వి. వి. రామప్రసాదు స్వాగతం పలికారు. శ్రీ ఎం. వి.సుబ్బారావు ప్రధానోపన్యాసం చేశారు.

దేశోద్ధారకుని స్వగ్రామమైన ఎంకుర్రును సర్వజన కేంద్రంగా అభివృద్ధి పరచాలని, విశ్వదాత మ్యూజియమును అక్కడి ఏర్పాటు చేయాలని, ఆ గ్రామానికి దేశోద్ధారకపురంగా నామకరణం చేయాలని సమావేశం కోరింది.

## పాతబస్తీలో పారిశుద్ధ్యంపై త్వరలో అధికారులసమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 26:

హైదరాబాద్ పాత బస్తీలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగు పర్చడానికి అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పరిపాలనా శాఖ మంత్రి శ్రీమతి పరోజినీ పుల్లారెడ్డి చెప్పారు. శ్రీమతి రెడ్డి సోమవారం ఉదయం నగర శివార్లలో మైసారం వద్ద రు. 14 లక్షల సర్వీస్ రిజర్వాయర్‌కు అంకు స్థాపన చేశారు.

విధులు, విధ్యుక్త ధర్మం విస్మరించిన అధికారులను క్షమించేది లేదని, కటినంగా శిక్షిస్తామని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో మంచి నీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. మైసారం రిజర్వాయర్ నిర్మాణం అరు నెలల్లో పూర్తి కాగలదని అన్నారు.

పబ్లిక్ హెల్త్ శాఖ చీఫ్ ఇంజినీర్, శ్రీ నారాయణ కృష్ణారావు మాట్లాడుతూ, మంజీరా రెండవ దశ పూర్తయితే జంట నగరాలకు మంచి నీటి కొరత వుండదని అన్నారు. మైసారం రిజర్వాయర్ వల్ల పాత బస్తీ నీటి ఎద్దడి తీరుతుందని, శాసన సభ్యుడు శ్రీ అమానుల్లా ఖాన్ తెలిపారు.

మైసారం రిజర్వాయర్ నీటినిల్వ శక్తి ప్రస్తుతం ఒక లక్ష గ్యాలన్లనుంచి రెండు లక్షల గ్యాలన్లకు పెరుగుతుంది.

## అతివాది అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 26:

కరీంనగర్ జిల్లా రేచర్లపల్లి అజ్ఞాతంగా ఉన్న అతివాదుల స్థావరాలపై జనివారం పోలీసులు గాలింపు చర్యలు జరుపుతుండగా మార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీకి చెందిన శ్రీ బాసమల యాను పోలీసులు అరెస్టు చేశారు.

అతనినడ్డనుండి పోలీసులు ఒక తుపాకీని, తూటాలను, పార్టీ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తోంది.

జగిత్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కేసులలో శ్రీ మల్లయ్యకు సంబంధం ఉన్నట్లు చెప్పబడుతోంది. శ్రీ మల్లయ్యను జుడీషియల్ కస్టడికి పంపించారు.


పెండ్లి ముందు, తర్వాత

వ్యక్తిగత గుప్తరోగములకు తొలి నిపుణుడైనట్టి అతి జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తేజము అతిశీఘ్రముగ నుండును.

భారతి ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్ Dr. RAI (GOVT. REGD.)

ఉదయం 9 నుండి 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9 వరకు. ఆదివారం సెలవు లేదు.

రాయ్ మెడికల్ హాల్ ESTD (1950)

మనోహర్ టాకీస్ పక్కన, బ్రాంచ్ మెయిన్ రోడ్, సికింద్రాబాద్-3 Ph: 76795

## దక్షిణ మధ్య రైల్వే

పత్రికా ప్రకటన

ప్రయోగాత్మకంగా ప్రస్తుతం వాడి—తే—పాస్ లైను మీదుగా నడుస్తున్న 29/30 రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లు తేది: 1, జూన్ 1981 నుండి యీ క్రింది వేళలో ఇదివరకటివలెనే వాడి స్టేషన్ మీదుగా ప్రయాణం చేయును.

| క్రిందికి చదువండి. 29 ఎక్స్‌ప్రెస్. | | స్టేషనులు | | పైకి చదువండి. 30 ఎక్స్‌ప్రెస్ |
|---|---|---|---|---|
| 17.35 | పాక | హైదరాబాద్ | రాక | 07.55 |
| 19.06 | రాక | వికారాబాద్ | పాక | 06.24 |
| 19.08 | పాక | | రాక | 06.22 |
| 21.15 | పాక | వాడి | పాక | 04.15 |
| 21.35 | పాక | | రాక | 03.50 |
| 09.30 | రాక | తిరుపతి | పాక | 16.05 |

ఇందువల్ల వికారాబాద్, మరియు వాడి మధ్యగల స్టేషన్‌లవద్ద వేళలో స్వల్ప మైన మార్పులు వుండును. ఈ రైళ్లు హైదరాబాద్, మరియు తిరుపతి నుండి 1—6—1981 నాడు బయలుదేరి వాడి స్టేషన్ మీదుగా ప్రయాణం చేయును.

నెంబరు: 29, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులకు వికారాబాదు స్టేషన్‌కు బదులుగా వాడి స్టేషన్ నందు "భోజనం" ఇవ్వబడును.

ఇతర వివరాలకు ఆయా స్టేషన్ మాస్టర్లను సంప్రదించ వలసిందిగా ప్రయాణికులను కోరడమైనది.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

PUB/87/81-82

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదువండి

## కృష్ణా జిల్లా 3 సమితి అధ్యక్ష పదవులు మె. కులాలకు కేటాయింపు

బందరు, మే 26: బందరు డివిజన్‌లో 62 పంచాయతీలకు, గుడివాడ డివిజన్‌లో 61 పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినట్లు కృష్ణా జిల్లా పంచాయతీశాఖ అధికారి ప్రకటించారు.

బందరు సమితిలో 15, బంటుమిల్లి సమితిలో 15, మొవ్వ—19, అవనిగడ్డ—13, మోపూరు—17, పామర్రు—15, కైకలూరు—10, మండవల్లి—19 గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి.

### సమితి అధ్యక్ష పదవులు

జగ్గయ్యపేట, మే 24: జూన్ 9వ తేదీన జరుగబోవు పంచాయతీ సమితి అధ్యక్షుల పదవులకు ఎన్నికలు జరుగనున్న సందర్భంగా కృష్ణా జిల్లాలోగల 18 సమితులలో పామర్రు, ఉయ్యూరు, కంచికచర్ల పంచాయతీ సమితి అధ్యక్షుల పదవులు షెడ్యూల్డు కులాలకు కేటాయింపు జరిగిందని, జిల్లా కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి అడేశాలు ప్రకారం ఈ నెల 19న ఎలక్షన్ నోటిఫికేషన్ చేశామని, చెల్లకల్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ వై. వి. నరసింహారావు వేడుకుడ పత్రికలవారికి తెలిపారు.

చెల్లకల్లు సమితి అధ్యక్ష పదవికి పోటీ చేయదల్చుకున్న వారు లంచ్ నెల 26వ సమితి కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలని ఆయన చెప్పారు.

### 5 పంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నికలు

చెల్లకల్లు సమితిలోని పెదమోదుకపల్లి చిన మోదుకపల్లి, కన్నెపాడు, గంధ్రాయి అప్పనపల్లి షెడ్యూల్డు కులం సర్పంచ్, పంచాయతీలకు సర్పంచ్, సభ్యుల పదవులకు గూడా ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయని, జూన్ 2వ జరుగనున్న పంచాయతీ ఎన్నికలకు గాను, పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు కూడా నిర్వహణ జరిగిందని బి.డి.ఒ. శ్రీ నరసింహారావు చెప్పారు.

## మిత సంతానానికి కుక్కర్లు

న్యూఢిల్లీ, మే 24: ఆడవాళ్లు కుటుంబ నియంత్రణ అవలంబిస్తే ప్రెషర్ కుక్కర్లు, కుట్టు మిషన్లు, రేడియోలు బహుమతులొస్తాయి. మగవారికయితే సైకిళ్లు, పెన్. ఎం. టి. గడియారాలు రేడియోలు, ట్రాన్సిస్టర్లు, రికార్డు ప్లేయర్లు లభిస్తాయి.

కుటుంబ నియంత్రణ ప్రోత్సాహానికి వైదిక లిగ్నైట్ కార్పొరేషన్ రూపొందించిన పథకంలోని కొన్ని విశేషాలివి. పబ్లిక్ రంగం సిబ్బందిలో కుటుంబ నియంత్రణను ప్రోత్సహించాలంటూ కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ పంపిన ఆదేశంపై ఈ పథకం రూపొందింది.

ఈ పథకం ప్రకారం రు. 500, 600లు విలువచేసే పైవస్తువులే గాక రు. 100 నుండి రు. 2000 వరకు నగదు బహుమతులు కూడా ప్రకటించబడ్డాయి. ఇంతే కాక, ప్రత్యేక క్యాబిన్ లీవులు కూడా ఇస్తారు.

ముగ్గురిలోపు పిల్లలను అంగీకరించే వారికి సరిహారం రు. 75 నుండి రు. 200లకు పెంచబడింది. ఇద్దరు పిల్లలకే అంగీకరించేవారికి రు. 250 లు, సర్టిఫికేటులో ఒక ప్రత్యేక ఇంక్రిమెంటు అభిస్తుంది.

ఇందుకు ప్రోత్సాహం చేసే వారికి కూడా బహుమానాలు నగదు ఇవ్వబడుతుంది. సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేసే వైద్యులకు, వైద్య సిబ్బందికి ఫీజులు లభిస్తాయి.

ఇవన్నీ కాకుండా సిబ్బందికి సంతాన నిరోధ ప్రబోధ కార్యక్రమాన్ని కూడా ఈ సంస్థ చేపట్టింది.

## పోలీసుల అదుపులో ఎమ్మెల్యే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 26:

ఇంటిలో పేలుడు పదార్థాలు దాచి ఉంచారనే నేరారోపణపై పోలీసులు ఎమ్మెల్యే శ్రీ వి. రాజేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇంటిలో పేలుడు పదార్థాలు దాచి ఉంచారని పోలీసులకు సమాచారం అందింది. ఆ సమాచారం ఆధారంగా పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు శ్రీ రాజేశ్వరరావు, మరికొందరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇంటిలో పేలుడు పదార్థాలు దాచి ఉంచారని పోలీసులకు సమాచారం అందింది. ఆ సమాచారం ఆధారంగా పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు శ్రీ రాజేశ్వరరావు, మరికొందరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


STEEL AUTHORITY OF INDIA LTD.

VISAKHAPATNAM STEEL PLANT

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్,

2వ అంతస్తు, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. కాంప్లెక్స్, విశాఖపట్టణం—530 020

Telephone: 64371 (8 lines) Telegrams: VISTEEL Telex No. 0495-334

టెండరు నోటీసు నం. VSP-3 of 1981-82 తేది 29 ఏప్రిల్ 1981.

ఈ దిగువ తెలియపరచిన పనులకు ఇటువంటి పనులలోనూ ఇంతి భారీ పనులలోనూ అనుభవంగల ప్రసిద్ధ సంస్థలనుంచిన్నీ మరియు భారతప్రభుత్వ సంస్థలలో తగిన తరగతులలో పనాదు కాబడిన కాంట్రాక్టర్లనుంచిన్ని నిర్ణీత ఫారములో వేర్వేరుగా సీలువేసిన బిడ్ టెండర్లను 25—6—81 సా. 3 గంటల వరకు స్వీకరించబడును. టెండర్లను కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్‌లో అదేరోజు సా. 3—30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షంలో తెరువబడును. ఏ యొక్క సంవత్సరంలో గాని రు. 25 లక్షలకు విలువకు మించిన పనులు చేయుటలో అనుభవం ఉండి, అట్టి అనుభవం సూచించు రుజువులను దరకాస్తుతో జతపర్చవలెను.

| వ.నెం. | పని పేరు | ధరావతు మొత్తం | టెండరు డాక్యుమెంటు | పూర్తిచేయు గడువు | టెండర్లు తెరచుతేది |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | విశాఖపట్నం స్టీల్ ప్లాంటు వద్ద కన్‌స్ట్రక్షన్ యార్డు, స్టోర్స్ కొరకు యార్డు కేబులింగ్, లైటింగ్ ఇన్‌స్టలేషన్ మరియు కమ్యూనికేషన్ వైరింగ్ (స్పెసిఫికేషన్ నెం. VSP/E-11) | 1% (టెండరు విలువలో ఒక శాతం) | రు. 101 (నూటఒక రూపాయి మాత్రం) | 10 (పది మాసములు దశలవారీగా) | 25.6.81 |

టెండరు డాక్యుమెంట్లు (ఇతరులకు మార్చుకొనరాదు) లను కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ నుంచి 9—6—81 నుంచి ఆఫీసు పనివేళలలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, విశాఖపట్నం స్టీల్ ప్లాం

# దౌర్జన్య చర్యలు సహించం: ప్రభాకరరెడ్డి హెచ్చరిక

వరంగల్లు, మే 26:

ప్రజాస్వామ్యముపై నమ్మకము లేదనీ, ఎన్నికలను వ్యతిరేకించిన వారే పంచాయితీ ఎన్నికలలో పోటీ చేస్తున్నారని, ఇదే ప్రజాస్వామ్యమనీ, ఎన్నికలలో ఎవరైనా పాల్గొన వచ్చు కానీ దుర్మార్గాలకు దిగి, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే సహించేది లేదనీ, కఠిన చర్యలు తీసుకుంటామనీ, రాష్ట్ర హోంమంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి తీవ్రవాద శక్తులను హెచ్చరించారు.

వరంగల్ జిల్లా వెలికట్ట గ్రామంలో హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

రాత్రిళ్లు దోపిడీలు చేసి, గోడలపై నినాదాలు వ్రాసి, బాంబులు వేసే నక్సలైట్లు ఎన్నికలలో పాల్గొనే అర్హత ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు.

ప్రజలు పంచాయితీ ఎన్నికలలో స్వేచ్ఛగా పాల్గొనాలనీ, ఆయన విజ్ఞప్తి చేశారు. దుర్మార్గాలు చేసే వారిపై పోలీసులు నిఘా పెస్తారనీ, ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరిగినా, వీరిని నిర్బంధంలోకి తీసుకుంటామన్నారు. ప్రజలు ఎన్నికలలో నిర్భయంగా పాల్గొనాలని ఆయన కోరారు.

పంచాయితీ ఎన్నికలలో వర్గవిభేదాలు లేకుండా అన్ని వర్గాల వారికి సీట్లు కేటాయించాలని ఆయన మనవిచేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయనీ, వాయిదా పడవని ఆయన తెలిపారు.

శ్రీమతి గాంధి నాయకత్వంలో ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య రాష్ట్రపనులలో కరువు నివారణకు, పంచి నీటి సౌకర్యానికి, కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారనీ, ఆయన అన్నారు. బీదల పార్టీ అని చెప్పుకునే సక్సలైట్లు బోంబాయి వంటి మహా నగరాలలో రోజుకు రూ.500 ఖర్చుతో ఉంటున్నారని ఆయన ఆరోపించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీహయగ్రీవాచారి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ప్రజలు తమ శ్రేయస్సైన వారినే ఎన్నుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందనీ, ముఖ్యంగా హరిజన, గిరిజనులకు సీట్లు కేటాయించి పెత్తందార్లకు ఇవ్వలేదని అన్నారు ఎన్నికలు సక్రమంగా జరుపుకోవాలని, ఆయన ప్రజలను కోరారు. ఇందిరమ్మ కాల్పుల సంఘటనను ఉగ్ర వాదశక్తులు ప్రజలను ఏమార్చి పెట్టడానికి ప్రచారం చేస్తున్నాయనీ, ఆయన అన్నారు. ప్రజాస్వామ్యం పై నమ్మకం లేనివారే ఎన్నికలలో పాల్గొంటున్నారని ఆయన నిర్మొహమాటంగా చెప్పారు.

తొర్రూరులోని పంచి నీటి ఎత్తు పథకానికి శ్రీ ప్రభాకర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

(హి. వ.)

—:o:—

## వివాహం

హైదరాబాదు, మే 26:

సిద్దిపేట శ్రీ వాస్ బాలిక్ స్టుడియో ఆర్టిస్టు శ్రీ వై. బాలయ్య ప్రథమ పుత్రిక చి. సౌ. విజయలక్ష్మికి, సిద్దిపేట వాస్తవ్యులు శ్రీ పుల్లూరి రాజేశం ప్రథమ పుత్రుడు చి. వేంకటేశముకు ఈ నెల 24వ తేదీ ఉదయం 11.15 గంటలకు సిద్దిపేట భారతనగర్‌లో వివాహం జరిగింది. వధూవరులను అహూతులు, బంధుమిత్రులు ఆశీర్వదించారు.

ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యకు జాతీయ సమైక్యత అవార్డును గవర్నరు శ్రీ కె సి. అబ్రహాం అందజేస్తున్న దృశ్యం.

# కేరళలో నక్సలైట్ ఉద్యమం ఇంకా బలంగానే ఉన్నదని సూచన

త్రివేండ్రం, మే 26:

కేరళ రాష్ట్రం కొచిరా వద్ద ఒక లోటు లుజపానిని నక్సలైట్లు పేలవార్చడం చూడగా ఈ ఉద్యమం అణచివేయబడుతుందనటం తోచినా కేరళలో దాని బట్టి బలం ఇంకా సమర్థవంతమైనదని పరిశీలకులన్నారు.

పోలీసులు కన్నుగారు బిల్లా చుట్టూ వలవేస్తున్నారు. పొంతుల మూలా ఇతర రాష్ట్రాలకు పారిపోకుండా నిరోధించడానికి ఈ జాగ్రత్త తీసుకున్నారు. లోటు లుజపానిని చేరు పేలుడు పదార్థాలు, ఆయుధాలు పోలీసులు కాపలా వున్నా కూడా నక్సలైట్లు చేజారిగా లంచు వారలో ఒక వర్గం తిరిగి జన్మ శ్రమలకు నిర్మూలనే పంథాకే మళ్లీ తమ్మిన్ను తలపెట్టినట్లు అర్థమౌతోంది. అర్థరాత్రి నేర జరిగిన అ దాడిలో ఒక నక్సలైట్ పోలీసు లాఠీ కాల్చి చేయబడ్డాడు.

ఈ మూలా పాలుమజుందార్ వర్గానికి చెందినట్లు తెలుస్తున్నది. వారికి కె. వేణు అనే పేరుగల నాయకత్వం వహించాడు. అతనికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులలో మంచి మద్దతు వున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సి. పుల్లారెడ్డి వర్గం, ఎ. వి. అర్యనీ నాయకత్వాన గల బోల్షివిక్ పార్టీ, కూడా బలంగా వున్నాయి. పుల్లారెడ్డి వర్గానికి కేరళలో దిలీప్ కుమార్ నాయకుడు. ఇక పోతే కోసురాం దాస్ వర్గం కార్మికులలో చురుకుగా పని చేస్తున్నది.

వేణు వర్గం ఒక సాంస్కృతిక బృందాన్ని ఏర్పాటు చేసింది. దాని పేరు "జనకీయ సాంస్కృతిక వేది". ఇది నక్సలైట్లు సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నది. కాటికల ప్రదర్శనలు, అవగాహన, జాతం వంటి పద్ధతులను వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిస్తున్నది. ఇటీల అవగాహనలు ఎప్పటికప్పుడు బయటపడుతున్నది.

నక్సలైట్ ఉద్యమం వ్యవస్థీకరణలో ఒకటిగా శ్రీ కానూ సన్యాల్ ఈ పోరాటం ఏలో చేశ పెట్టారు.




# సహకార నూలు మిలుల సీతిగతులు

పెట్టిన పెట్టుబడుల మీద ఆదాయం రాకపోవటం, దినదిన వర్ధమానంగా వున్న నష్టాలు, ఉత్పాదకశక్తి మేరకు ఉత్పత్తి చేయకపోవటం. మిల్లులు మూతపడటం, ఉత్పత్తి కనీస నియమిత స్థాయికి చేరుకోలేకపోవటం, పాత బాకీలు— ఇది మన రాష్ట్రములో వున్న సహకార నూలు మిల్లుల చరిత్ర.

ఒక్కొక్క మిల్లు ఒక్కొక్క నూతన చరిత్ర సృష్టించింది. హైదరాబాదులోని మిల్లులో చెల్లించిన మూలధనం రూ. 20.10 లక్షలయితే, 1974 వరకూ దానికి వచ్చిన మొత్తం నష్టం రూ.53.99 లక్షలు. జూన్ 1979 నాటికి అయిదు మిల్లులలో చెల్లించిన పెట్టుబడి ఎంత వుంటే అందులో 39 శాతం మేరకు నష్టం వచ్చింది. అలాగే కరీంనగర్ జిల్లాలోని మిల్లులలో కూడా చెల్లించిన మూలధనం కన్నా నష్టమే ఎక్కువ. అయిదు మిల్లుల మొత్తం నష్టం రూ. 174.12 లక్షలు. ఈ మిల్లులు ఉండాల్సిన కనీస స్థాయిలో ఏర్పాటు చేయకపోవటం వల్ల కాలం చెల్లిన తరహా యంత్రాలు అమర్చటం వల్ల నష్టాలు వచ్చాయని ఆడిటర్ జనరల్ నివేదిక పేర్కొంది. మరి అలాంటి యంత్రాలతో కూడిన మిల్లులకు ఎలా అనుమతి ఇచ్చారో, ఎవరు ఇచ్చారో ఈ నివేదికలో పేర్కొనలేదు. రెండు మిల్లులు మినహా మిగతా మిల్లులకు డివిడెండు ప్రకటించలేదు. ప్రకటించిన రెండింటిలో ఒకటి (ప్రకటించినడివిడెండు చెల్లించాల్సి) వచ్చినదికి దాని ఆర్థిక పరిస్థితి దెబ్బతిని, చెల్లించలేని పరిస్థితిలో పడింది. ఈ మిల్లులకు ప్రభుత్వం రు.152.05 లక్షలు రాయితీలు ఈ మిల్లులకు ప్రభుత్వం రు. 152.05 లక్షల రూపాయల అప్పు ఇస్తే చెల్లించాల్సిన గడువు దాటినా ఇంకా చెల్లించని మొత్తం రు. 71.74 లక్షలు.

కనీసం 25 సెల కమ్మళ్లు వుంటే అప్పు సహకార మిల్లు అర్థికంగా తన కాళ్లపైనా తాను నిలబడలేదని చెప్పినా కూడా, ఒక్కటి అప్పు మిగతా మిల్లులన్నింటిలోనూ అంతకు తక్కువ కుదుళ్లే వున్నాయి.

పోని, ఆ తక్కువ కదుళ్లకైనా పూర్తి పని వుందా అంటే అదీ లేదు. అంతర్గాం, నెల్లూరు, చీరాల, రాజమండ్రి, సంగంకల్ మిల్లులకు వాటి ఉత్పాదక శక్తిని ఉపయోగించుకోలేక పోయాయి. పై మిల్లులో మొదటిమిల్లు రెండు సంవత్సరాలు మూసే సారు కూడా. మిగతావి 42 శాతం మించి తమ ఉత్పాదక శక్తిని వినియోగించుకోలేకపోయాయి.

మిల్లుల ఉత్పత్తిని బట్టి నగటున బాగా పనిచేసే మిల్లులు, బాగా పనిచేయని మిల్లులుగా వర్గీకరించారు. ఈ వర్గీకరణ ప్రకారం నాలుగు మిల్లులు మొదటి వర్గానికి ఇంకా క్రింది స్థాయిలోనూ, రెండింటి విషయంలో బాగా చేయని మిల్లుల కన్నా కేంద్ర స్థాయిలో వున్నట్లు తేలింది.

తమ దూరాటానికి కంత రేటుమెజుకో డాలు అప్పిచ్చి, ఈ మిల్లులు అసలే సరిగా పని చేయకపోవటం, ప్రభుత్వం అర్థిక సహాయం చేస్తే తప్ప సరిగ్గా నడవలేని స్థితిలో వుండగా, ఇందులో రెండు మిల్లులు ఇతర సహకార మిల్లుల్లో పెట్టుబడి పెట్టాయట. ఆ సహాయం పొందిన మిల్లులు ఇప్పటికీ డివిడెంట్లు ప్రకటించలేదు.

అన్నిసంస్థల అక్కౌంటుల ప్రతిసంవత్సరం ఆడిట్ చేస్తుంటారు. కాని అంతర్గాం మిల్లుఅక్కౌంటుల్లో 1970—71 తర్వాత సమజూరుగా మిగతా అన్ని మిల్లుల్లో 1976—77 తర్వాత అక్కౌంటులు ఆడిట్ జరగనే లేదు. ఈ మిల్లుల్లో ఉండాల్సిన స్టాక్స్ లేదు. స్టోర్సులో మందిసరుకులు ఉండాల్సిన నిల్వలు ప్రతి సంవత్సరం ఆడిట్ రిపోర్టులో పేర్కొనబడ్డాయి, ఒక మిల్లు ఇప్పటికీ దాని బాధ్యతను నిర్వర్తించలేకపోయింది.

కరీంనగర్ జిల్లా అంతర్గాంలో కొంత కీకుల సహాయార్థం ఒక నూలు మిల్లు ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అప్పులనుండ, గ్రాంటులజండి ఏ లూపంలో అయితేనేమి రెండున్నర కోటు భర్చు చేశాయి. అయినా, ఆ మిల్లును నిలబెట్టలేకపోయారు. 1976 నాటికి 123.44 లక్షల రూపాయల నష్టం వచ్చిందనీ,సహకార స్పిన్నింగ్ మిల్లు ఇండస్ట్రీస్ కి ఈ బాధ్యత అప్పగించారు.వాళ్లకు చేతకాకపోయినకీ, ఒక ప్రయోగానికు సంస్థకు ఇచ్చారు. వాళ్లు చేసారేత్తారు. ఇప్పటికు రెండు ప్రభుత్వ సంస్థలు, శాఖల తమ్మిడి యాజమాన్యాన్ని అప్పజెప్పారు.

అసలు సహకార సంస్థలే ఎక్కువ ప్రవేశపెడితే అర్థిక పరిస్థితి అంతా అయోమయమే కనిపిస్తుంది. అనంతపురం జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి ఎనిమిది సహకార సంస్థలకు 182 వేల రూపాయలు అర్థిక సహాయం చేసింది. ప్రయత్నం. కాని అభివృద్ధి అనేది ఏక్ తాన కొనసాగలేదనీ ఆడిట్ రిపోర్టు తెలియచేసింది.

కృష్ణా జిల్లా కూరగాయల పెంపకం దాన్ని మార్కెటింగ్ సొసైటీకి ఏర్పాటులో వసూలేసేటు రు. 11.7 లక్షల రూపాయల అర్థిక సహాయం ఇవ్వటం జరిగింది. ఈ సొసైటీ తీరుల గిడ్డంగి సౌకర్యాల ఏర్పాటు చేయటం ప్రారంభించి 10 సంవత్సరాలైంది. అయినా, ఏ కారణాల వల్లనైనా గాని, ఈ పథకం పని ప్రారంభించలేదు. ఇచ్చిన డబ్బు తిరిగి వచ్చే సూచనలూ లేవు. (డి, ఎన్. ఎస్)

# బస్ ఛార్జీల పెంపు: మహేంద్ర నిశిత విమర్శ

వరంగల్, మే 26

ఆర్. టి. సి. బస్సు ఛార్జీలను పెంచడం ఎవర్నిఉద్ధరించినదని, బస్సు రేట్ల పెంపుదల వల్ల ప్రజల మీద ఎంత భారం పడుతుందని కార్మిక నాయకుడు సి. పి. ఐ. నాయకుడు శ్రీ శి.ఎల్.మహేంద్ర [ఎం.ఎల్.ఎ.] అన్నారు. నిర్వహణ లోపాలే ఆర్. టి. సి. కి నష్టాలు రావడానికి కారణమని ఆయన అన్నారు.

వరంగల్లులో బస్సుల తయారీ విభాగాన్ని వెలకొల్పాలన్న కార్మికుల ప్రభావి ప్రాయాన్ని సమీకరించేందుకు వరంగల్ ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ ఏర్పాటు చేసిన కార్మిక యూనియన్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మహేంద్ర పై విధంగా చెప్పారు.

ఆల్విన్ సంస్థ నుండి బస్సుల భాగాల తయారీ విభాగాన్ని ఆర్. టి. సి. కి బదిలీ చేయాలని, హైదరాబాదు, నెల్లూరులోని బస్సు భాగాల తయారీ కేంద్రాలను విస్తరింప చేసేందుకు ఆం. టి. సి. కి అనుమతి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వరంగల్‌లోనూ, తిరుపతిలోనూ రెండు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కరువుభత్యం పెంచాలని డిమాండ్ చేస్తే బదులుగా నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల అరికట్టాలని కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిడర్ డా. కె. భాస్కరరావు అన్నారు. సభకు అధ్యక్షత వహించిన వరంగల్ బాంకు ఉద్యోగుల సమన్వయ సంఘాధ్యక్షుడు శ్రీ కె. లక్ష్మీనారాయణ ఈ సమావేశం ఏర్పాటు చేసినందుకు ఆర్. టి. సి. ఉద్యోగులను అభినందించారు.

ఆర్. టి సి. ఉద్యోగుల యూనియన్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ చక్రపాణి ఈ సమావేశం లక్ష్యాలను వివరించారు.

# వయోజన విద్యా కేంద్రాలకు షెడ్ల నిర్మాణం

నల్లగొండ, మే 26:

ఈ జిల్లాలోని సూర్యాపేటలోని పట్టి ఖమ్మం గ్రామంలో వున్న వయోజనవిద్యా కేంద్రాన్ని షెడ్యూనిర్మించేందుకు తగు చర్యలు చేస్తామని నల్లగొండ రెవిన్యూ డివిజనల్ అధికారి, వయోజన విద్యా కేంద్రం అధ్యక్షులు శ్రీ సుందరరావు ప్రజలకు హామీనిచ్చారు.

గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ దారులకు పంట పండించే విధానం వ్యవసాయంలో ఎన్నున్న సాంకేతిక పరమైన మార్పులను ఎప్పటికప్పుడు తెలియజేయ వలసిందిగా ఆయన సూర్యాపేటలోని స్థానిక శిక్షణ పొందిన అధికారిని కోరినట్లు, వయోజన విద్యాకేంద్ర కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వారు తెలిపారు జిల్లా.

సూర్యాపేట సమితిలో మొదటిదశలో 3వేల వయోజనులను విద్యార్థులుగా చేసినట్లు ఈ ఏడాది తాలూకాలో అనుసంధాన గ్రామ ప్రాంతాలలో 150 వయోజన విద్యాకేంద్రాలను ప్రారంభించినట్లు వయోజన విద్యాకేంద్రం పూర్వ అధికారి శ్రీటి. నారాయణ తమ వార్షిక నివేదికలో పేర్కొంచారు. ఈ కేంద్రాలను హరిజనవాడ 40,లంబాడీ తండాలలో 27, వెనుకబడ్డ తరగతుల వాడల్లో 74,దాన్నిని యేర్పాటు చేసినట్లు, ఆయన తెలిపారు.

వయోజన కేంద్రంలో కూర్చునేందుకు చాపలు కొనేందుకు దుర్గాబాయి, చిలుకమని కమిటీసభ్యుడు శ్రీ రా. సుబ్బయ్య తెలిపారు.

## అటవీశాఖ కర్నూల్ సర్కిల్‌కు రూ. కోటి ఆదాయం

కర్నూలు, మే 26:

కర్నూలు సర్కిలులోని కర్నూలు—కడప బ్యాంకు చెంచు అటవీశాఖ ఈ సంవత్సరం ఒక కోటి28 లక్షల 2 వేల రూపాయల ఆదాయం ఆర్జించినట్లు కర్నూలు సర్కిల్ అటవీశాఖ కన్సర్వేటర్ శ్రీ వేణుగోపాల తెలిపారు.

కర్నూలు డివిజనులో రూ.25589 సంచులలో రూ. 50,545 అమ్మకాలలో రు. 33,228 కలుపుకొని రూ. 4,952సంచులలో రూ. 3,531 రాబడితో రూ.18,985ల ఎగుమతి ఆదాయం ఆర్జించినట్లు ఆయన తెలిపారు. ఈ బ్యాంకులో 15 లక్షల రూపాయలుఖర్చుతో వివిధ క్రమాలను చేపట్టి నట్లు కూడా ఆయన విలేకరులకు తెలిపారు.

[హి. వ.]

## ఇంద్రవెల్లి కాల్పులపై ఒ.పి.డి.ఆర్. నివేదిక

హైదరాబాదు, మే 26:

ఇంద్రవెల్లి కాల్పులకు బాధ్యులయిన అధికారులను శిక్షించాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంఘం కమిటీ కోరింది. కమిటీలో తాడిమండలి సత్యాలు శ్రీ ఎం. మాధవరావు, కవి నిఖిలేశ్వర్, అడ్వకేట్ శ్రీ వి. సర్వతాలం, జస్టీసులు శ్రీ కె. పి. అయ్యరు ఉన్నారు.

కమిటీ ప్రకటించిన నివేదికలో కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు పింఛను ఇవ్వాలని, గాయపడిన వారి అర్థిక పింఛను, గిరిజన భూముల సర్వే, సరిహద్దులను ఎత్తివెయ్య, భూములలోని గిరిజనులకు భూములు ఇవ్వాలని సిఫార్సులు చేయబడ్డాయి.

పోలీసుల కాల్పులలో ఎన్ని జరిగినదీ ప్రకటించాలని ప్రజలు కోరాలని కమిటీ చైర్మన్ శ్రీ మాధవరావు అన్నారు.

## ఎ.పి. ఆసుపత్రుల కార్యదర్శుల సంఘం

హైదరాబాదు, మే 26:

ఆంధ్రప్రదేశ్ ఆసుపత్రుల కార్యదర్శుల సంఘం కొత్త కార్యవర్గం ఇలా వలె ఎన్నికయింది. అధ్యక్షులుగా శ్రీ ఎ. ఎ. జలీల్, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. వి. కృష్ణారావు, శ్రీ కె. నరసింహులు, కార్యదర్శిగా శ్రీ పి. ఎ. షణ్ముఖరావు, సహ కార్యదర్శులుగా శ్రీ ఎమ్. వి. నాయక్, శ్రీమతి అమీనాబేగం మూర్తి, కోశాధికారిగా శ్రీ పి. వెంకటరావు ఎన్నికయినారు. ప్రచారకులు వి. ఎం. శ్రీహరి, ఎం. వి. సుబ్బారావు, కె. నరసింహులు నాయుడు, కె. నరసింహం, వి. సుబ్బారావు, కె. సత్యనారాయణ, ఎం. కనకయ్య, డి. సత్యనారాయణ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు.

## జన్నిలిస్టుల సహకార గృహనిర్మాణ సంఘం కార్యవర్గం

హైదరాబాదు, మే 26:

హైదరాబాద్ జర్నలిస్టుల సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షులుగా శ్రీ వి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ సంగారి వీరప్రభాకర్, కార్యదర్శిగా శ్రీ పి. ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం శ్రీ దేవీ ద్వారకా ఫంక్షన్‌లో జరిగిన ఎన్నికలలో శ్రీయుతులు కడియాల అమర సింగ్, సుబ్బ నరేష్ కుమార్, దేవులపల్లి యాదగిరి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం మూడేళ్ల పదవిలో వుంటుంది.

## జంటనగరాల స్వాతంత్ర్యయోధుల సంఘం

హైదరాబాదు, మే 26:

జంటనగరాల స్వాతంత్ర్యయోధుల సంఘం ఇటీవల శ్రీ కె. వి. ఏండదినాథ్ అధ్యక్షతన గాంధిభవన్‌లో సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

శ్రీ కె. వి. ఏండదినాథ్ అధ్యక్షుడు, శ్రీయుతులు కుండి జగన్నాథం, ఆకుల రాజయ్య గుప్త, ఎ. బాల్‌రెడ్డి ఉపాధ్యక్షులు, శ్రీ కె. విఠల్‌రావు, శ్రీ అంబాదాస్ రావు, శ్రీ పి. లక్ష్మీకాంతరావు ప్రధాన కార్యదర్శులు, శ్రీ గణేశ్ శర్మ, శ్రీ కె. వీరప్ప కార్యదర్శులు. శ్రీ వెల్దుర్తి మాణిక్య రావు కోశాధికారి. మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు.

## లారీ—ఎడ్లబండి ఢీ: ఇద్దరి దుర్మరణం

హైదరాబాదు, మే 26:

కరీంనగర్ జిల్లా గోదావరి ఖనిలో ఈ నెల 22న ఎన్టీఆర్ బొగ్గు తీసుకు వెళ్తున్న లారీ ఒకటి ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మరణించారు. ఎద్దు కూడా మరణించింది.

లారీ డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు. మేము దర్యాప్తు చేస్తున్నారు.

# అస్తమయం

ప్రముఖ టాటన్ పారిశ్రామికవేత్త మా తండ్రిగారైన

## శ్రీ శ్రీ కొల్లిపర సుబ్బారావుగారు

22-5-81 శుక్రవారం రాత్రి గం. 12-30 లకు స్వర్గస్థులైనారని మిక్కిలి దుఃఖముతో తెలియజేయుచున్నాము.

తేది 5—6—81 శుక్రవారం రోజు దశాహము, తిలోదక దర్శోదకములు.
తేది 6—6—81 శనివారం షోడ సపిండీకరణములు, ప్రేతలు, రాత్రి 7 గంటలకు ఆశీర్వచనము.
తేది 7—6—81 వైకుంట సమారాధన జరుగును గాన తెలియచేయుడమైనది.

—ఇట్లు—

శ్రీమతి కొల్లిపర పుష్పావతి (భార్య)
శ్రీ కొల్లిపర అప్పారావు (కుమార్డు)
శ్రీమతి కొల్లిపర పుష్పలత (కోడలు)
శ్రీ కొల్లిపర శ్రీరామమూర్తి (కుమార్డు)
కుమారి కొల్లిపర కేదారేశ్వరికవిత (కుమార్తె)
కుమారి కొల్లిపర రేణుకాదేవి (కుమార్తె)

శ్రీమతి నంబూరు పండితరాజకుమారి (కుమార్తె)
శ్రీ నంబూరు వెంకటనారాయణ (అల్లుడు)
శ్రీ కొల్లిపర వెంకటేశ్వర్లు (తమ్ముడు)
శ్రీ కొల్లిపర రాజేశ్వరరావు (తమ్ముడు)
శ్రీ పల్లపోతు సత్యనారాయణ (బావ)
శ్రీమతి పల్లపోతు సీతామహాలక్ష్మి (చెల్లెలు)

గుంటూరు, రామన్నపేట, 1వ లైను.